నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 19 | అక్టోబర్ | 2024 | పేజీలు : 20



## విధి నిర్వహణలో అంకితభావం అవసరం

నిజాయితీగా పనిచేయండి

మీకు అండగా నిలుస్తా

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



2 లో



# కలవని చేతులు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 18, ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ నేతల వర్గ విభేదాలు ఒకరి పై ఒకరు ఆరోపణలు కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికి వర్గ పోరు తగ్గడం లేదు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని బలోపేతం చేయకుండా ఎవరికి వారే వ్యవ హరిస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతు న్నాయి. పదవులపై పెట్టిన శ్రద్ధ పార్టీ పటిష్టత పై పెట్టడం లేదని కార్య కర్తలు సైతం ఆరోపిస్తున్నారు. ఓ వైపు సినియర్ నేతల మధ్య గ్యాప్ మరో వైపు ఉనికి కోసం కొందరు నేతల గ్రూపు రాజకీయాలు మిగతా 2లో..

- నేతల మధ్య వర్గ విభేదాలు
- ఒకరిపై ఒకరు ఆరోపణలు
- అయోమయంలో పార్టీ శ్రేణులు

## పెట్రోల్ పోసుకొని ఒంటికి నిప్పు

### పాలకుర్తి ఠాణాలో యువకుడి ఆత్మహత్యా యత్నం

### కాపాడబోయిన ఎస్ఐ కానిస్టేబుల్ కు గాయాలు



8 లో

నేటి దినపత్రిక
సూర్య

ప్రముఖ దినపత్రిక అడ్వర్టైజ్మెంట్ విభాగములో
వరంగల్ ,హనుమకొండ జిల్లా కేంద్రంలో
పనిచేయుటకు అనుభవం గల

యాడ్ ఎగ్జిక్యూటివ్స్

కావలెను

వేతనం : 18000/- ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు వెంటనే సంప్రదించవలసిన నెం
9885221755

## విధి నిర్వహణలో అంకితభావం అవసరం

### నిజాయితీగా పనిచేయండి మీకు అండగా నిలుస్తా

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వరంగల్ క్రైం అక్టోబర్ 18 సూర్య న్యూస్ : నిజాయితీతో విధులు నిర్వహిస్తూ, పోలీస్ శాఖ కు కీర్తి ప్రతిష్ఠలు తీసుకవచ్చే పోలీస్ సిబ్బందికి అండగా నిలుస్తానని వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బందికి సూచించారు. వర్ధన్నపేట ఏసీపీ కార్యాలయం తనిఖీ వచ్చిన పోలీస్ కమిషనర్ కార్యాలయ, పోలీస్ స్టేషన్ సిబ్బందితో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారి సాధక భాధలను పోలీస్ కమిషనర్ అడిగితెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిబ్బంది వ్యక్తిగత, శాఖపరమైన సమస్యలు వుంటే ప్రతి శనివారం రోజున కమిషనరేట్ కార్యాలయంలో తనను వ్యక్తిగతంగా కలుసుకొని తమ సమస్యలు తెలియజేయవచ్చని, అలాగే ఇందుకోసం పోలీస్ కంట్రోల్ రూం లో ప్రత్యేకంగా పోలీస్ అధికారిని నియమించడం జరిగిందని. సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో భాగంగా రేపు ఉచిత మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిందని. ఈ క్యాంపు ను సిబ్బంది వారి కుటుంబ సభ్యులు వినియోగంచు కోవాలని పోలీస్ కమిషనర్ సిబ్బందికి తెలిపారు.



# కలవని చేతులు



మొదటి పేజీ తరువాయి..

ఆ పార్టీ కి తల నొప్పిగా మారుతున్నాయని పార్టీ నేతలే పేర్కొంటున్నారు. కీలక నేతల మధ్య రోజు రోజుకి అంతర్గత కలహాలు పెరుగుతున్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నా యి. పరకాల, వరంగల్ తూర్పు, పశ్చిమ, వర్ధన్నపేట, స్టేషన్ ఘన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్గాలుగా విడి పోవ డంతో కార్యకర్తలు అయోమయానికి గురువుతు న్నారు. పదేళ్ల తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాల్సింది పోయి వ ర్గాలుగా విడిపోవడంతో కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారు. వ ర్గాలుగా ఉండటంతో కొత్తగా పార్టీలో చేరాలనుకునే వారు సైతం వెనకడుగు వేస్తున్నారని తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్గాలుగా వీడిపోవ డంతో కార్యకర్తలు అయోమయానికి గురువుతున్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం అమలు చేస్తున్న గ్యారంటీ లను ప్రజల్లో తీసుకవెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపునకు కృషి చేయాల్సింది పోయి ఎవరికి వారు యమునా తీరే అన్నచందంగా వ్యవహరిస్తున్నారని కార్యకర్తలు వాపో తున్నారు. మంత్రి కొండా సురేఖ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్గీయుల మధ్య నెలకొన్న ఫ్లెక్సీ ల వివాదం పార్టీలో కుంపట రాజేసింది. గీసుకొండ మండలంలో అధిపత్య రాజకీయాలు ఇద్దరు నేతల మధ్య విభే దాలు పొడచూపడానికి బీజం వేశాయి. గత శాసన సభ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చివరి సమయంలో భాజపా నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరి పరకాల నుంచి పోటీ చేశారు. ఎన్నికల సమయం లో కొండా, రేవూరి మధ్య సఖ్యత ఉంది. ఎమ్మెల్యేగా రేవూరి గెలిచిన నాటి లొల్లి మొదలైంది. గత పది నెలలుగా వరుస వివాదాలు జరుగు తు న్నాయి. ఎమ్మెల్యేగా నేనుండగా మంత్రి సురేఖ పెత్తనం ఏంటని రేవూ రి ప్రశ్నిస్తున్నారు. మంత్రి హోదాలో అన్ని నియోజకవర్గాల్లో సమన్వ యం చేయాల్సిన మంత్రి ఇలా చేయడం సరైందేనా అని నిలదిస్తున్నారు. పర కాలలో మొదటి నుంచి కొండా ను నమ్ముకున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే రేవూరి ఉద్దేశపూర్వకంగా ఇబ్బం దులకు గురి చేయడం , పోలీసుల చేత కొట్టించడం ఎంత వ రకు సమంజసమని మం త్రి సురేఖ బహాటంగానే విమర్శలు చేశారు. దీంతో గీసుకొండలో కొం డా , రేవూరి వర్గాల నాయకులు, కార్యకర్తలు రెండు వర్గాలుగా చీలారు. ఇదిలా ఉండగా ఇప్పటికే అభివృద్ధితో పాటు ఉమ్మడి వరంగల్ రాజకీ యాల పై ప్రత్యేక దృష్టి పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి , టిపి సిసి అధ్యక్షులు ఆరా తీశారు. ఇదే సమయంలో ఇంటెలిజెన్స్ వర్గాలు కూడా అంతర్గత విబేదాలు, గ్రూపు రాజకీయలపై నివేదికలు పంపినట్లు సమాచారం. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీలో ముఖ్య నాయకులు, నేతల నడుమ వైరుధ్యాలు సద్దుమణగడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. చాలా చోట్ల ఎవరికి వారే యమునా తీరే లా వ్యవహరిస్తున్నారు. కీలక నేతల మధ్య రోజు రోజుకూ అంతర్గత కలహాలు పెరుగుతున్నాయి. వరంగల్ తూర్పులో బయటకు బాగానే కనిపిస్తున్న మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మధ్య సఖ్యత లేదన్న వాదన కేడర్ లో ఉంది. ఫలితంగా ద్వీతీయ శ్రేణి నాయకులు కూడా గ్రూపులుగా చీలిపోయి ఉన్నారు. స్టేషన్ ఘన్ పూర్ లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, సింగాపురం ఇందిర వర్గాలు నిప్పు నీరులా ఉన్నాయి. వరంగల్ పశ్చిమ లో నాయిని రాజేందర్ రెడ్డి , జంగా రాఘవరెడ్డి కేడర్ కూడా రెండు గానే ఉన్నాయి. వర్ధన్నపేటలో కూడా గ్రూప్ రాజకీయలు నెలకొన్నాయి. వరంగల్ తూర్పు , పశ్చిమ , వర్ధన్నపేట, జనగామ, స్టేషన్ ఘన్పూర్ నియోజ కవర్గాల్లో పరిస్థితి నివురు గప్పిన నిప్పులా ఉంది. ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీ లను ప్రజల్లో తీసుక వెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపునకు కృషి చేయాల్సింది పోయి ఎవరికి వారే యమునా తీరే అన్నచందంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించి అందరిని ఒక్క తాటిపైకి తీసుక రావాలని కార్యకర్తలు కోరుతున్నారు.

# ఎస్సీ ఎస్టీల అభ్యున్నతి కృషి చేయాలి

### ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య




వరంగల్ ప్రతినిధి అక్టోబర్17 మేజర్ న్యూస్(సూర్య): ఎస్సీ,ఎస్టీల అభ్యున్నతికి కృషి చేయాలని రాష్ట్ర షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన కమిషన్ సభ్యులు ప్రవీణ్, లక్ష్మీనారాయణ,లీలాదేవి, రాంబాబు నాయక్,డిసిపి రవీందర్ లతో కలిసి ల్యాండ్,సర్వీస్ అట్రాసిటీ కేసులు వివిధ అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఎస్సీ ఎస్టీలకు అందుతున్న అభివృద్ధి ఫలాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి మంజూరైన నిధులు, వినియోగించి నిధులకు సంబంధించిన వివరాలను శాఖల వారీగా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో అట్రాసిటీ కేసులను త్వరగా పరిష్కరించి బాధ్యులకు న్యాయం చేయాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రభుత్వ నియామకాలలో రోల్ ఆఫ్ రిజర్వేషన్ను కట్టుదిట్టంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు.విదేశీ విద్యా పథకం గురుకుల పాఠశాలలో ఎస్సీ విద్యార్థులకు అందుతున్న భోజనం వసతి సౌకర్యాలు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పై సమీక్షించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వివిధ శాఖల ద్వారా సంక్షేమ పథకాలు అందేలా జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తున్నట్లు తెలిపారు.సివిల్ రైట్స్ డే నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,ఆర్డిఓ కృష్ణవేణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి,జిల్లా ఎస్సీ,బిసి సంక్షేమ అధికారులు భాగ్యలక్ష్మి పుష్పలత సంబంధిత శాఖల అధికారులు, రెవిన్యూ అధికారులు తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# ఒంటరి మహిళలే టార్గెట్






## అంతర్ జిల్లా చైన్ స్నాచర్ అరెస్ట్
## జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆక్టోబర్18,మేజర్ న్యూస్. (సూర్య): ఒంటరి మహిళలను టార్గెట్ చేసి మెడల లోంచి చైన్ స్నాచింగ్ పాల్పడుతున్న అంతర్ జిల్లా చైన్ స్నాచర్ ను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ తెలిపారు.మహబూబాబాద్ పోలీసుస్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రానికి చెందిన అంగోత్ విక్రమ్ అనే యువకుడు డ్రిల్లింగ్ మిషన్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆన్ లైన్ బెట్టింగులకు అలవాటు పడి అప్పులపాలయ్యాడు.డబ్బులు ఎలా సంపాదించాలో ఫేస్ బుక్ లో చైన్ స్నాచింగ్ సీన్ లను చాలా సార్లు చూశాడు.తాను కూడా అలాగే చైన్ స్నాచింగ్ లకు పాల్పడి డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనం పై ఖమ్మం,మహబూబాబాద్ ప్రాంతాల్లో గుర్తు పట్టకుండా ముఖానికి మాస్క్ ధరించి తిరుగుతూ ఒంటరిగా ఉన్న మహిళల మెడల్లో బంగారు ఆభరణాలు లాక్కొని 11 చోరీలు చేశాడు. దొంగిలించిన బంగారు వస్తువులను అమ్మేందుకు మహబూబాబాద్ పట్టణానికి వస్తుండగా ఆర్తి గార్డెన్ సమీపంలో పోలీసులను చూసి పారిపోతుండగా పోలీసులు అతడిని వెంబడించి అదుపులోకి తీసుకొని విచారించగా ఈ చోరీల విషయం బయటపడింది.చైన్ స్నాచర్ నుజిల్లా కేంద్రం లో అదుపులోకి తీసుకొని అతడి నుంచి 14 లక్షల 63 వేల రూపాయల విలువైన 20.9 తులాల బంగారు ఆభరణాలు,ద్విచక్ర వాహనం,సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకోగా,మనప్పురం గోల్ లో తాకట్టులో ఉన్న 2 లక్షల 31 వేల విలువైన 33 తులాల బంగారు ఆభరణాలను కూడా త్వరలో స్వాధీనం చేసుకుంటామన్నారు. ఇతనిపై సస్పెక్ట్ షీట్ మరియు పీడీ యాక్ట్ కూడా పెట్టి నిఘా పెంచడం జరుగుతుందన్నారు.కావున ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి ఏమనగా ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు మీ ఏరియాలలో అనుమానాస్పదంగా తిరిగినట్లయితే వెంటనే డయల్100 కి కాల్ చేయలన్నారు. ఈ కేసులో విశ్వసనీయ సమాచారం సేకరించి నేరస్తులను పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ కుమార్ సిబ్బంది పీసీ లు నరేష్ బాలు మరియు మధుసూధన్ రెడ్డి లను సుధీర్ రామ్ నాథ్ కేకన్ అభినందించినారు.ఈ మీడియా సమావేశంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, డీఎస్పీ తిరుపతి రావు,సి.ఐ లు,ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆటపాటలతో విద్యార్థులకు
# మానసిక ఉల్లాసం

ఖానాపూరం అక్టోబర్ 18,సూర్య మేజర్ న్యూస్: ఖానాపూరం మండలంలోని జడ్పిఎస్ఎస్ పాఠశాల ఆవరణలో ఎంఈఓ శ్రీదేవి హాజరై కళా ఉత్సవ్ మండల స్థాయి కార్యక్రమంలో మాట్లాడుతూ ఆటపాటల ద్వారా విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతో పాటు సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఎంఈఓ శ్రీదేవి అన్నారు. ప్రతి విద్యార్థి తనలోని ఉత్తమ నైపుణ్యాలకి సానపెట్టడం ద్వారా ప్రత్యేకతను చాటుకోవాలని అన్నారు. గురువారం ఖానాపురం జడ్పీ స్కూల్ వేదికగా ఏర్పాటు చేసిన కళా ఉత్సవ్ మండల స్థాయి పోటీలను ఆమె నిర్వహించి విజేతలను అభినందించారు. సంగీతం డాన్స్ వాయిద్య పరికరాలతో సంగీతం,థియేటర్ ఆర్ట్స్,విజువల్ ఆరట్స్ ,కథాకథనం తదితర అంశాలలో పోటీలు నిర్వహించి జిల్లా స్థాయి పోటీలకు నేడు పంపించనున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీదేవి, హెచ్ఎం విజయ, ఆరిఫ్ హుస్సేన్, చంద్రమౌళి , రవి కుమార్, నాయుడు తదితరులు ఫాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో గురుకులాలకే పెద్ద పీఠ

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి
## విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి

తొర్రూర్ అక్టోబర్18 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మున్సిపాలిటీ పరిధి లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల, మరియు మైనారిటీ సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ₹స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝూన్సీ రెడ్డి హాస్టల్లోన్ని తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందినీ అడిగి తెలుసుకొన్ని పాఠశాలలోని సదుపాయాల చెత్త,మరుగుదొడ్ల, నిర్వహణ సీజనల్ జ్వరాలు,తీసుకోవలసిన జాగ్రత్తల పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్ని,విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్న ₹పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వనీ రెడ్డి.





కార్యక్రమం లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని,విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు, విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులను మందలించారు,సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు, తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని ఝూన్సీ రెడ్డి వెంట మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్ బిజ్జల అనిల్ కుమార్ ముఖ్య నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఎమ్మెల్యేను అవమానిస్తే గిరిజనుల సత్తా చూపిస్తాం

## ఎల్ హెచ్ పి ఎస్ మండల నాయకులు దేవేందర్

నెల్లికుదురు అక్టోబర్ 18 మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ మురళినాయక్ రాజ్యాంగబద్ధంగా గిరిజన ఎమ్మెల్యేగా ప్రజలందరి మద్దతుతో 50వేల భారీ మెజార్టీతో గెలిచిన గిరిజన ఎమ్మెల్యేను తక్కువ చూపుతో గిరిజనుడని అవమానకర ఏకపదజాలంతో మాట్లాడిన వారికి గిరిజనులు బుద్ధిచెబుతారని ఎల్ హెచ్ పి ఎస్ మండల నాయకులు దేవేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో దేవేందర్ మాట్లాడుతూ వ్యక్తిగతమైనటువంటి స్వార్థపూరిత అవకాశాల కోసం ఎమ్మెల్యేపై దూషించడంతగదని, గిరిజన ప్రజాప్రతినిధుల జోలికొచ్చి కుల అహంకారంతో డబ్బు అహంకారంతో అవమానిస్తే గిరిజనుల ప్రతాపం చూపిస్తామనిఅన్నారు. నువ్వు దొర అనే కదామాలంబాడిజాతిని మమ్మల్ని అవమానిస్తున్నావు మా దమ్ము నీకు కూడా చూపిస్తాం దొరగారు జాగ్రత్త అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి కార్యకర్తలు బాలాజీనాయక్, రాజు, శంకర్, బొజ్యా, రమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు .



# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలి

**విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి**

**టిజిఎస్పి చైర్మన్ మహేందర్ రెడ్డి**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆక్టోబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి అన్ని ఏర్పాట్లను సిద్ధం



చేయాలని టిజిఎస్పి చైర్మన్ మహేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ త్రీ పరీక్షల నిర్వహణపై చైర్మన్ మహేందర్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా టిజిఎస్పి చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్, ప్రభుత్వం, అత్యం త ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే గ్రూప్ త్రీ,టూ, పరీక్షలు నిర్వహ ణకు యంత్రాంగం పూర్తి సిద్ధంగా ఉండాలని, స్ట్రాంగ్ రూములను సిద్ధం చేయాలని, రూట్ మ్యాప్ ల ప్రకారం సిబ్బందిని నియమిం చి, ఎలాంటి పవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు.మూడు పెపర్స్ లకుగానూ నవంబర్ 17, తేదీన ఉదయం, సాయంత్రం, రెండవ రోజు, 18,న ఉదయం ఒక్క పేపర్ లకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, జిల్లాలో (21) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో మహబూబాబాద్ డివిజన్ (13) తొర్రూరు డివిజన్ (8) ఉన్నాయని, జిల్లా వ్యాప్తంగా 7704, మంది పరీక్షలకు హాజరవుతున్నారని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్, రెవెన్యూ, ఆర్సిఓ సంబంధిత శాఖల సిబ్బందితో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని పరీక్షల నిర్వహణకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని టీజీఎస్పీ చైర్మన్ కు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్, తొర్రూర్, ఆర్డీవోలు అలివేలు,నరసింహారావు, జెఎన్టియూ ప్రిన్సిపల్ బలరాం నాయక్, తహసిల్దార్ భగవాన్ రెడ్డి, పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో**

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**

రాయపర్తి అక్టోబర్ 18(మేజర్ న్యూస్ సూర్య): ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రైతుల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అందులో భాగంగానే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ అందిస్తూ రైతులను రాజు చేయడమే లక్ష్యంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు ఈ కొనుగోలు కేంద్రాలలో ఎవరైనా చీటింగ్ చేసినట్లయితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంతో పాటు కాట్రపల్లి గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి గారితో కలిసి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వి రెడ్డి మాట్లాడుతూ రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో రైతు సంక్షేమ ప్రభుత్వంగా పనిచేస్తుందన్నారు అందులో భాగంగానే రైతులకు సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ అందిస్తుందన్నారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని ఆమె కోరారు రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు అధికారులు జాగ్రత్తలు పాటించాలన్నారు దొడ్డు రకం సన్న రకం ధాన్యాన్ని వేరువేరు కల్లాలుగా ఏర్పాటు చేసి వాటి ద్వారా కాంటాలు జరపాలని అన్నారు





రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందాలని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి కోరారు. ఆడపిల్లలకు వరం లాంటిది కల్యాణ లక్ష్మి.. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేదింటి ఆడ పిల్లలకు కళ్యాణ లక్ష్మి పథకం వరం లాంటిదని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో 12 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా అందజేశారు పెళ్లీడుకొచ్చిన ఆడపిల్లల తల్లిదండ్రులకు ఈ పథకం భరోసానిస్తుందన్నారు ఈ పథకంలో ఎవరైనా అవకతవకలకు పాల్పడినట్లు తెలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే**

మండలంలోని కృష్ణపురం గ్రామానికి చెందిన ఎర్ర లలిత శ్రీనివాసుల కుమారుడు రాజు కసర బోయిన కళ్యాణి యాకయ్య దంపతుల కుమారుడు బన్నీ ఇద్దరు యువకులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శుక్రవారం కిష్టాపురం గ్రామానికి వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు వారి కుటుంబాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో వారి వెంట అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి డి ఎం ఓ సురేఖ డిఎం సివిల్ సప్లై ఆఫీసర్ సంధ్యారాణి పిఎసిఎస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ ఏవో వీరభద్రం ఏ ఈ ఓ లు మనస్విని సాయి ఏపీవో కుమారస్వామి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి పాలకుర్తి దేవస్థాన చైర్మన్ కృష్ణమాచార్యులు డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి ఏపీఎం కిరణ్ నాయకులు బిజ్జాల సోమనాదం కుందూరు జయపాల్ రెడ్డి కృష్ణారెడ్డి రెంటాల గోవర్ధన్ రెడ్డి ముద్రబోయిన వెంకటేశ్వర్లు మంద యాకూబ్ రెడ్డి ఉల్లెంగుల నరసయ్య వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌లో బగ్గుమన్న వర్గ పోరు



నెల్లికుదురు అక్టోబర్ 18 మేజర్ న్యూస్(సూర్య): ఎన్నికలసమయంలో మొదలైన వర్గపోరురోజురోజుకీ పెరుగుతూబగ్గుమనే స్థాయికి చేరుకుని నిన్న జరిగినసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కార్యక్రమంలో కార్యకర్తలమధ్య జరిగిన వాగ్వాదం వేదితమే.మహబూబాబాద్ శాసనసభ్యులుభూక్య మురళి నాయక్ సమాచారం అందివ్వకుండామండలంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి చేసినవ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యపాల్ రెడ్డిఅన్నారు. శుక్ర వారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్యపాల్ రెడ్డి,కాసం లక్ష్మారెడ్డి,బాలాజీ నాయక్ మాట్లాడుతూమేము ఎవరిని ఆగౌరవ పరచలేదని,అందరూ సమానులే అనిచెక్కుల పంపిణీ కార్యక్రమంలో మండలఅధ్య క్షులు ప్రభాకర్ స్వయంగా పాల్గొనితర్వాత ప్రెస్ మీట్ లో మాట్లాడడం ఎంతవరకు కరెక్ట్ అనిప్రశ్నించారు. ఎమ్మెల్యేప్రతి గ్రామం నుండి ఒక ముఖ్యకార్యకర్తతో చరవాణిలో మాట్లాడి ఇందిరమ్మకమిటీలు సేకరించాలని అవి కూడాఅందరూ కార్యకర్తలు కూర్చుని సానుకూలంగా చర్చించిఒక నివేదిక ఇవ్వాలనిచెప్పారని అన్నారు. దానిని వక్రీకరించి మాకు పెత్తనం ఇవ్వ లేదనిమాట్లాడడంభావ్యం కాదని

## యాదవరెడ్డి వ్యాఖ్యలను ఖండించిన సత్యపాల్ రెడ్డి

**పద్ధతి మార్చుకోకపోతే సరైనగుణపాఠం చెప్తాం**

**సత్యపాల్ రెడ్డి**

అన్నారు.కొత్తగా వచ్చినవారికిపెత్తనం ఇస్తున్నారు అంటు న్నారుకానీ నేను 1993 నుండిప్రత్యక్షంగా రాజకీయంలోకాంగ్రెస్ పార్టీలో ఉన్నామనిగుర్తు చేశారు. ఎంతసేపు మేము కాంగ్రెస్ పార్టీ మేము కాంగ్రెస్పార్టీ అంటూ మాట్లాడుతున్నారు, ఎవరు కాదన్నారనిప్రశ్నించారు.ఎన్నికల సమయంలోఖర్చు చేసి గెలిపించుకున్నామని అంటున్నారు కానీమీరుసొంతంగఖర్చు చేశారా అని ప్రశ్నించారు.ఎమ్మెల్యే ఇచ్చిన వాటితో ప్రచారాలు నిర్వహించి మీరే మొత్తం చేసినట్టు మాట్లాడడంఎంతవరకు సబబోఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యేప్రోటోకాల్ పాటించడం లేదని ఎమ్మెల్యేని పొలిమేర దాటనీయంఅని అంటున్నారు,ఎమ్మెల్యే ఒక గిరిజన బిడ్డ అనివివక్షతో ఇదంతా చేస్తున్నారని, అసలుయాదవ రెడ్డి ఎప్పుడు ప్రోటోకాల్ పాటించాడని ప్రశ్నించారు.

మీకు ఒక న్యాయం మాకు ఒక న్యాయమామీరు ఇష్టారాజ్యంగా ప్రవర్తించి ఎమ్మెల్యే పై బురద చల్లడం సరికాదని హెచ్చరించారు.కొత్తగా వచ్చిన వారికిప్రాముఖ్యత ఇస్తున్నారనిఅన్నారు,నేను అధికార పార్టీ నుంచి కాంగ్రెస్ కి వచ్చినా సొంత ఖర్చులతో పార్టీకిఎంతో పని చేశాననిదానిని గుర్తించి నాకు పదవి ఇచ్చారు కానీనేను పరపతిచూయించుకోలేదని అన్నారు.నువ్వు కష్టపడితేనో నేను కష్టపడితేనోఎమ్మెల్యే గెలవలేదని అందరి సహకారంతోనే ఎమ్మెల్యే గెలిచారనిగుర్తు చేశారు.ఈ కార్యక్రమంలోమాజీ వైస్ ఎంపీపీవెంకటేష్,సీనియర్ నాయకులు పులి వెంకన్న,పట్నచెట్టి నాగరాజు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్,ఓరి పెళ్లి ఉప్పలయ్య,మద్ది రాజేష్,రాస వెంకట్రెడ్డి,పెరుమాండ్ల మల్లేశం,ఇట్టేదేవేందర్ రెడ్డి,వెలిశాల దేవేందర్ రావు,జాగిరియాకసాయిలు,కొప్పుశీను,వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులుతదితరులు ఉన్నారు.



ఎన్నికల సిబ్బంది యువతలో చైతన్యం కల్పించి

## ఓటరుగా నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18,మేజర్ న్యూస్ (సూర్య): ఎన్నికల విభాగం సిబ్బంది, యువత లో చైతన్యం కల్పించి ఓటరుగా నమోదు చేసుకొనుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్,తో కలిసి స్పెషల్ సమ్మరీ రివిజన్- 2025, స్వీప్ ఆక్టివిటీస్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్- 2025, స్వీప్ ఆక్టివిటీస్ ద్వారా జిల్లాలో 18, సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకొనుటకు, యాక్షన్ ప్లాన్ ప్రకారం విద్యాసంస్థలు, గ్రామీణ, పట్టణ పరిధిలలో బూత్ లెవెల్ అధికారులు, స్వయం సహాయక బృందాలు, ఎన్నికల విభాగం సిబ్బంది, యువత లో చైతన్యం కల్పించి ఓటరుగా నమోదు చేసుకోవలన్నారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్, మధుసూదన్ రాజు, స్వీప్ నోడల్ అధికారి జి.మరియన్న,డిపిఓ హరిప్రసాద్, డిఇఓ రాజేశ్వర్, కలెక్టర్ పరిపాలన అధికారి పవన్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

## మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ప్రావీణ్య



కాజీపేట, అక్టోబర్ 18, మేజర్ న్యూస్: హనుమకొండ జిల్లా కాజీపేట మండలం కడిపికొండ లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శుక్రవారం సందర్శించారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యతో పాటు ఏకరూప దుస్తులు, టెక్స్ట్ నోట్ బుక్స్ పంపిణీ గురించిన వివరాలను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుక రావాలన్నారు. పాఠశాలలో ఏవైనా సమస్యల పరిష్కారానికి సంబంధించి ప్రతిపాదనలు అందజేస్తే చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాజీపేట తహసీల్దార్ బావు సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ

### వరంగల్ కలెక్టర్ సత్య శారదా దేవి



రాయపర్తి అక్టోబర్ 18(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ను శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు పాఠశాలలోని భోజన శాలలను పరిశీలించి వంటలను రుచి చూశారు విద్యార్థులకు రుచికరమైన భోజనాలను అందించాలని అన్నారు పాఠశాలలోని మరుగుదొడ్లు క్రీడా ప్రాంగణం పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు ఏమైనా అవసరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు పాఠశాలలోని విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కల్పించాలని ప్రిన్సిపాల్ స్వరూపరాని ని ఆదేశించారు పాఠశాలలోని ఏమైనా అవసరాలు ఉంటే తమ దృష్టి



తీసుకురావాలని తెలిపారు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి విద్యార్థులను నిష్ణాతులైన స్టూడెంట్స్ గా తీర్చిదిద్దాలన్నారు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చదువులో బాగా రాణించి భవిష్యత్తులోఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె కోరారు అలాగే మండలంలోని తిరుమలాయపల్లి గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ ఆశ్రమ పాఠశాలను ఆమె తనకి చేశారు ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతులు పట్ల ఆమె ఆరా తీశారు విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు ఆమె వెంట తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ కవిత తదితరులు ఉన్నారు

# పిర్యాదుల కోసం కంట్రోల్ రూం ఏర్పాటు

హన్మకొండ అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: ధాన్యం కొనుగోళ్లలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమును జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లుకు చేరేవరకు పర్యవేక్షణ పై ఫిర్యాదుల పరిష్కారానికి కంట్రోల్ రూమును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 8:00 నుండి రాత్రి





8:00 వరకు పనిచేసేలా అధికారులకు విధులు కేటాయించినట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచులు, కొనుగోళ్ల ప్రక్రియ మానిటరింగ్ మరియు మొదలగు సమస్యల పరిష్కారానికి నెం: 7330751364 నెంబరుకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమములో అదనపు జిల్లా కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల సంస్థ, జిల్లా గ్రామీణ అధికారి మరియు జిల్లా కో ఆపరేటివ్ అధికారి మరియు జిల్లా అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్సవ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన జల్లి విద్యార్థినిలు

చెన్నారావుపేట అక్టోబర్ 18 (సూర్య మేజర్ న్యూస్): కళా ఉత్సవ పోటీల్లో జల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. శుక్రవారం హనుమకొండలోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ హై స్కూల్ లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉత్సవ పోటీల్లో జల్లి పాఠశాలకు చెందిన విద్యార్థినిలు దీక్షిత, చిట్టి, అశ్రిత, అంజలి, మల్లీశ్వరి అనే చిన్నారులు గ్రూప్ డాన్స్ లో జిల్లా స్థాయిలో





రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ తెలిపారు. జిల్లా స్థాయిలో రెండవ స్థానాన్ని సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినిలకు జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఇతర జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రశంస పత్రాలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను, గైడ్ టీచర్ శ్రీలతలను ప్రధానోపాధ్యాయురాలు సరళతో పాటు ఉపాధ్యాయులు నాగేశ్వర చారి, జగన్మోహన్, వెంకటేశ్వరరావు, అశోక్, శైలజ, అనిత, పద్మావతి, పిడి గుగులోతు బిక్షపతి, అభినందించారు.

# మీడియా ముసుగులో మూగజీవాలు ఇసుక అక్రమ రవాణా

### 22 మూగజీవాలు గోశాలకు తరలింపు

### అక్రమంగా రవాణాకు పాల్పడుతున్న ఐదు గురి పై కేసు నమోదు

### నిఘా నీడలో ములుగు జిల్లా

### సీసీ కెమెరాల ద్వారా ప్రతి రోజూ పర్యవేక్షణ చేస్తున్న జిల్లా ఎస్పీ శబరీష్

### ఏటూర్ నాగారం ఎస్ఐ తాజుద్దీన్

ఏటూరు నాగారం అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: మీడియా చాటున ఎలాంటి అనుమతులు లేకుండా మూగ జీవాలను అక్రమంగా తరలిస్తున్న ఐదు గురి పై కేసు నమోదు చేసి డీసీఎం. కారు సీజ్ చేయడం జరిగింది. ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్ వివరాలు వెల్లడించారు. తెల్లవారుజామున వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఎస్కార్ట్ వాహనంగా కారు అతివేగంగా వస్తుండడం దాని వెనకాల డీసీఎం వాహనం అతివేగంగా ఒకదాని వెనుక ఒకటి రావడంతో వాహనాలను ఆపి తనిఖీ చేయగా అక్రమంగా మూగజీవాలను తరలిస్తున్న ఐదు గురు ఇందులో ప్రధాన వ్యక్తి .కన్నబోయిన శీను తండ్రి కొమరయ్య (35) సంవత్సరాలు కులం యాదవ్. వృత్తి






రిపోర్టర్. సెల్ షాప్ నిర్వహణ చేస్తూ గత కొంతకాలంగా ఎలాంటి అనుమతులు లేకుండా మూగ జీవాల అక్రమ రవాణాకు పాల్పడుతూన్నాడు. వాహనాలలో రాత్రిపూట.మూగ జీవాలను తరలిస్తున్న క్రమంలో తన కారును ఎస్కార్ట్ వాహనంగా ముందు వెళ్తూ వాహనాలు దాటిస్తూన్నారు.. ఆత్కూరి రవీందర్ తండ్రి చిన్ని. ( 29.) సంవత్సరాలు. కులం ఎస్సీ మాదిగ. వృత్తి డ్రైవర్ గ్రామము.కమలాపురం మంగపేట మండలం. . జైస్లావత్ కుమార్ తండ్రి వస్త్రమ్ (24) సంవత్సరాలు కులం లంబాడ. వృత్తి డ్రైవింగ్.




గ్రామము దొడ్ల కొత్తూరు ఏటూర్ నాగారం. కొడాలి కృష్ణ తండ్రి సారయ్య ( 34) సంవత్సరాలు. కులం ఎస్సీ మాదిగ. గ్రామం7 జంగాలపల్లి. ములుగు. వృత్తి కూలి . ఉచిత శ్రీను తండ్రి కొమరయ్య. (22) సంవత్సరాలు కులం యాదవ్. వృత్తి డిగ్రీ విద్యార్థి పైన పేర్కొన్న వ్యక్తులు ముందు ఎస్కార్ట్ వాహనం నెంబర్ ఏపీ 16 సి ఏ 3656 గలకారులో వెనుక డీసీఎం వాహనం టీఎస్ 12 వీటి 4046 గల వాహనంలో 22 మూగజీవాలనుఅక్రమాగా తరలిస్తున్న విరి పై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరిగింది.అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవుఅక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా చూస్తూ ఊరుకునేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఏటూర్ నాగారం ఎస్సై తాజుద్దీన్ హెచ్చరించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు. ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి మూగజీవాలు ఇసుక అక్రమ రవాణా అసాంఘిక కార్యక్రమాలపై నిత్యం నిఘా ఏర్పాటు చేయడం జరిగింది వాహనాల తనిఖీలు చేపడుతున్నామన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలతొ పాటు ఏటూర్ నాగారం మండలంలో సి సి కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ శబరీష్ నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు.చీకటి మాటున రాత్రులు కొంతమంది వ్యక్తులు అక్రమ సంపాదనకు అలవాటు పడి యూనిఫామ్ ధరించి ఇసుక లారీల వద్ద నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రిపూట సంచరిస్తూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే తమకు తెలియదని అపోహాలో ఉన్నారని సీసీ కెమెరాలు నిఘా నేత్రాల ద్వారా నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. జల్సాలకు అక్రమ సంపాదనకు అలవాటు పడి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## జడ్.పి.హెచ్.ఎస్ తీగలవేణి ప్రభుత్వ పాఠశాలకు క్రీడా దుస్తుల పంపిణీ



గూడూరు అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య ): శుక్రవారం రోజున తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ సమితి వారి ఆధ్వర్యంలో మండలంలోని ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , తీగల వేణి నందు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు ఫారూఖ్ మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని రకాలుగా సహకారం అందించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు క్రీడల్లో రాణించాలని,రాష్ట్రీయ, జాతీయ ,అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనాలని, చదువు మాత్రమే కాదు చదువుతో పాటూ క్రీడల్ని ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ఈ క్రీడా దుస్తులు అందివ్వడం జరగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, జి. రాణి పిడి ఉపాధ్యాయులు ఏ .ధర్మానాయక్ గారు జె .పురుషోత్తం గౌడ్ , పి సాంబయ్య , సంపత్ , లక్ష్మయ్య గ, నాగరత్న , రఫీ , మహేందర్ గ, రవి ,రాంప్రసాద్ విద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



---

## క్షేత్ర స్థాయిలో పత్తి చేన్లను పరిశీలన

### బిఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు

ఖానాపురం అక్టోబర్ 18,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపురం మండలంలోని వేపాచెట్టు తండా గ్రామపంచాయితీ పరిధిలో పత్తి చేనులను రైతులతో కలిసి పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు. ఈసంవత్సరం వర్షాలు పడిన వెంటనే ఖానాపురం మండలపరిధిలోని అన్నిగ్రామాలలో సన్న, చిన్నకారు రైతులు షుమారు( 5000 )ఐదువేల ఎకరాలలో పత్తి పంట సాగుచేయడం జరిగింది. రైతులు కస్టపడి దుక్కులుదున్ని, విత్తనాలు నాటి, ఎరువులువేసి, ప్రభుత్వం రైతుబంధు డబ్బులు ఇవ్వకున్నా, అప్పులుచేసి అన్నిపెట్టుబడులు పూర్తిచేసి పంటకోసం ఆశగా ఎదురుచూస్తున్నసమయంలో అకాల వర్షాలతో పత్తిచేలలో ఉన్న పూత, కాయరాలిపోయి దిగుబడి లేక రైతులు నష్టపోవడం జరిగింది. ప్రతి ఎకరాకు 35,000. వేలనుండి 40,000 వరకు పెట్టుబడులు పెట్టినరైతుకు సగటున ఎకరాకు 10 క్వింటాల ప్రతి దిగుబడి రావలసి ఉండగా, ఒకటి, రెండు క్వింటాలు మాత్రమే రావడం వలన చేసిన శ్రమపోను పెట్టుబడి కూడా నష్టపోయి అప్పులపాలు అవుతున్నారు. ఈ సమయంలో ఆదుకోవలసిన ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలేదు. రైతులబాదలను గమనించి శుక్రవారం రోజు రైతులతో కలిసి బిఆర్ఎస్ మండల నాయకులు క్షేత్ర స్థాయిలో పత్తి చేలను పరిశీలించడం జరిగింది. ఈసందర్భంగా ప్రభుత్వం వెంటనే స్పందించి తగినపరిహారం ఇప్పించి పత్తి రైతులను ఆదుకోవాలి. వచ్చిన కొద్దిపాటి దిగుబడికి రైతులు సరిఅయిన ధర పొందటంకొరకు సిసిఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయాలి. వెంటనే



స్థానిక శాసనసభ్యులు ద్రుష్టి పెట్టి రైతులకు నష్టపరిహారం ఇప్పించాలి అని మండల రైతులపక్షాన డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు గారు, మండలపార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్య , మాజీ సర్పంచ్ లు కాస ప్రవీన్ కుమార్ భూక్యా పద్మావతి వెంకన్న, పద్మ అశోక్, గ్రామపర్టీ అధ్యక్షులు,ఎస్కె యాకుబ్ పాషా,పాయిండ్ల యాదగిరి,దారావత్ బుచ్య నాయక్, క్లస్టర్ ఇంచార్జులు,ఎస్కె మౌలానా, వేల్పుల లింగయ్య సీనియర్ నాయకులు, రైతులు పాల్గొనడం జరిగింది.

---

## చిన్నారిని ఆశీర్వాదించిన డీసీసీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు

ఖానాపురం అక్టోబర్ 18,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూర్ గ్రామంలో రెడ్డి పెద్దరంగారెడ్డి ఫంక్షన్ హాల్లో ఎల్లబోయిన ఆంజనేయులు వెన్నెల , పిఏసిఎస్ కార్యాలయం సీఈఓ ఆంజనేయులు దంపతుల కూతురు వైష్ణవి సారీ ఫంక్షన్కు హాజరై ఆశీర్వదించిన నియోజకవర్గం కన్వీనర్ వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు.ఈ కార్యక్రమలో అశోకనగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎల్ది శ్రీనువాస్,మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపని, మండలం ప్రధాన కార్యదర్శి పోడుపూగంటి మధు యువజన కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ మోడెమ్ ఎల్లగౌడ్ ఎస్సి సెల్ మండలం అధ్యక్షులు జాడి అచ్చుతం,మాజి వార్డ్ మేబర్ పొనుగోటి ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు,మారం వెంకటరెడ్డి పల్స రమేష్,బొంపెల్లి అనిల్, బైరి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సకాలంలో లబ్ధిదారులకు అందాలి



వరంగల్ ప్రతినిధి అక్టోబర్17 మేజర్ న్యూస్(సూర్య): జిల్లాలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే ప్రతి పథకం సకాలంలో లబ్ధిదారులకు అందేలా అధికారులు చూడాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ బలరాం నాయక్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జరిగింది.గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి,కె ఆర్ నాగరాజు,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి మునిసిపల్ చైర్పర్సన్స్ గుంటి రజిత,అంగోతు అరుణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన ప్రగతి పనుల లక్ష్యాలను సంబంధించి పంచాయతీరాజ్, జాతీయ రహదారుల విభాగం, గ్రామీణ అభివృద్ధి, మెప్మా, రోడ్ల భవనాలు, జిల్లా పరిషత్,గ్రామీణ తాగునీటి సరఫర,విద్యుత్, వ్యవసాయ, విద్య,వైద్యం,ఆరోగ్యం,మహిళా శిశు సంక్షేమం నీటిపారుదల , జిడబ్ల్యూఎంసి ,మున్సిపల్ తదితర శాఖల ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (ఎంజిఎన్ఆర్జిఎస్) ,నేషనల్ ఫుడ్ సేఫ్టీ (ఎన్ ఎఫ్ ఎస్), నేషన్ సోషల్ అసిస్టెంట్ ప్రోగ్రాం (ఎన్ఎస్ఏపి), దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన (డిడిఏవై), దీన్ దయాల్ ఉపాధ్యాయ, గ్రామీణ కౌశల్ యోజన ( డి డి యు జి కే వై), స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామీణ్ (ఎస్ బి ఎం జీ), ప్రధానమంత్రి కృషి సించాయి యోజన,అమృత్ 2.0,స్మార్ట్ సిటీ, హృదయ్,15వ ఆర్థిక సంఘం, ఎంపీ లాడ్స్,ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ పోర్టల్ (ఇ - నామ్), ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పి ఎం ఈ జీ పి),శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతీయ రూర్బన్ మిషన్ పథకాల పురోగతి పై కూలంకషంగా సమీక్షించారు.

**మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక ప్రకారం ప్రజల ప్రయోజనార్ధం అమలు చేసే ప్రతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఉపాధి కూలికి వంద రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ క్రింద వంద పనిదినాలు పూర్తి చేసిన వారికి ఉన్నతి క్రింద శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించాలన్నారు. అంగన్వాడి సహాయకుల పోస్టులను భర్తీ చేయుటకు వెంటనే ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుటకు చర్యలు తీసుకోవాలి.స్మార్ట్ సిటీ పథకం పనులలో వేగం పెంచి నిరీష్ట గడువులోగా పూర్తి చేయాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్యం అందించాలి అన్నారు. మంజూరైన 3 అర్బన్ ప్రైమరి హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కోరిన విధంగా గ్రేటర్ వరంగల్ లోని 14వ డివిజన్లో ఏనుమాముల మార్కెట్ వద్ద యూ పి హెచ్ సి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.చోక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం కింద వరంగల్ జిల్లాకు లక్షల ఎకరాల్లో సాగు నీరు అందించనున్న దృష్ట్యా పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు.

**మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ దిశా సమావేశానికి హాజరైన గ్రేటర్ వరంగల్ మేయర్,ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్లు**



**నగర మేయర్ గుండు సుధారాణి**

స్మార్ట్ సిటీ పథకం కింద 944.67 కోట్ల రూపాయల వ్యయంతో 108 అభివృద్ధి పనులను చేపట్టగా అందులో 49 పనులు పూర్తయ్యాయని,మిగతా 59 పనులు పురోగ దశలు ఉన్నాయన్నారు.స్మార్ట్ సిటీల పనుల గడువు జులై 2024 నాటికి ముగిస్తుండగా, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి గడువును మార్చ్ 2025 వరకు పెంచడంపై మేయర్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.మంచినీటి పైప్లైన్లు లీకేజ్ వల్ల మంచినీటి సరఫరా లో ఇబ్బందులు కలుగుతున్నాయని, మునిసిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.




**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో అమలవుతున్న పనుల పురోగతిలో అధికారులంతా పనులు వేగవంతం చేయాలన్నారు. విద్యార్థులు లేని ప్రభుత్వ పాఠశాలను రేశనలైజెషన్ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో చేసిన పనుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో గతంలో ప్రభుత్వం ద్వారా భూపట్టాలు ఇచ్చిన ప్రాంతంలోనే రెండు పడక గదులు నిర్మించారని, ఆ డబుల్ బెడ్ రూమ్ లను పట్టాదారులకే కేటాయించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

**నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట నియోజకవర్గంలో కృషి విజ్ఞాన్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని కోరారు. కొన్ని పాఠశాలలలో మరమ్మతులు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. గత ఐదు సంవత్సరాల డాటా ఆధారంగాతక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న పాఠశాలలను రేషనలైజ్ చేయాలని కోరారు.అమృత్ 2.0 క్రింద చేపట్టుతున్న అభివృద్ధి పనులు పూర్తిచేసి మార్చి ఒకటి నాటికి నర్సంపేట కు మంచినీరు అందించాలని కోరారు.

**వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు**

ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని ఆయా పోలీస్ స్టేషన్ లకు అనుసంధానం చేయాలని అన్నారు. వరంగల్ నగరం 14 వ డివిజన్ లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

---

# రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వమే చేపడుతుంది

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

## హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

వర్దన్నపేట అక్టోబర్ 18(మేజర్ న్యూస్ సూర్య): గ్రేటర్ వరంగల్ పరిధిలోని కడిపికొండలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అని రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసిన దేశంలోని ఏకైక ప్రభుత్వం మనదని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే బడుగు బలహీన వర్గాలు, రైతుల పక్షపాతి ప్రభుత్వం అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఏ ఒక్క రైతు కూడా ధాన్యం విషయంలో మోసపోకుండా ఉండేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయవచ్చునని తెలిపారు రైతులను ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ తో కలిసి తనవంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి రూ. 500 లను బోనస్ ఇవ్వడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ విషయాన్ని రైతులందరూ గుర్తుంచుకోవాలన్నారు. సన్న రకం ధాన్యాన్ని ఎన్ని క్వింటాలు పండిస్తే అన్ని క్వింటాలును కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని తెలిపారు దొడ్డు సన్న రకం ధాన్యాలను కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు దొడ్డు, సన్న రకం దాన్యం కొనుగోలుకు ఏర్పాట్లను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. రూ. 25 వేల కోట్ల నిధులను ప్రభుత్వం సమకూర్చిందని, రైతులు ధాన్యం అమ్మిన కొద్ది



రోజుల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఇందుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు సన్న బియ్యం అందుబాటులో ఉంటుందన్నారు. 9 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 18 వేల కోట్ల రుణమాఫీ చేసి ఇంకా మూడు నాలుగు నెలల్లో మరో రూ. 12 కోట్లను అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. 43 లక్షల మంది రైతులకు రూ. 30 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. పంటల సాగుకు నాణ్యమైన కరెంటును ప్రభుత్వం అందిస్తుంది అని తెలిపారు. రైతులు విద్యుత్తు సమస్యతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠ



శాలల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తాను అని ప్రతి హాస్టల్ ను సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను వీలైతే సొంత డబ్బులను ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ విలేజ్ ఏర్పాటు చేయడం వలన విద్యార్థులు ఆటలువైపు దృష్టి సారిస్తారని పేర్కొన్నారు అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని ప్రతి మండలంలో శుక్రవారం ఒక ధాన్యం కొనుగోలు కేంద్రం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. వరి కోతలకు హార్వెస్టర్ యంత్రాల కొరత లేకుండా ఉండేందుకు వాటి యజమానులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. వరి కోతలకు హార్వెస్టర్ల వినియోగంతో ఎలాంటి తరుగు లేకుండా వస్తుందని అన్నారు. రైతులతో కూడా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసారి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వేరువేరుగా సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ శాఖ నుండి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి తెలుపు, నీలిరంగు టోకెన్లను ఇవ్వాలని ఏఈఓ లను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్ రావు, అనిత రంజిత్, దర్గా కాజీపేట పిఎసిఎస్ చైర్మన్ వనం రెడ్డి, డి సిఓ నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి ఉమారాణి, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు సన్నద్ధం కావాలి

**తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి**

**గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యల పై తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 18, మేజర్ న్యూస్: జిల్లాలలో గ్రూప్స్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ఎం. మహేందర్ రెడ్డి గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. నవంబర్ 17 , 18 తేదీలలో నిర్వహించు గ్రూప్ 3 పరీక్షలు మరియు డిసెంబర్ 15, 16 తేదీలలో నిర్వహించు గ్రూప్-2 పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలలో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని, ఈ ప్రక్రియ రేపటి లోగా పూర్తి చేయాలని కమిషన్ చైర్మన్ కలెక్టర్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల ధృవీకరణ పూర్తయిన తర్వాత అభ్యర్థుల వివరాలతో కూడిన ఓ.ఎం.ఆర్ షీట్ల ముద్రణ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నా పత్రాల, ఇతర ముఖ్యమైన సామాగ్రి భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ లను గుర్తించాలని అన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా జిల్లాలోని ఒక ప్రాంతంలో ఉన్న పరీక్షా కేంద్రాలకు రీజనల్ కో ఆర్డినేటర్లను నియమించాలని తెలిపారు. గ్రూప్ 3 పరీక్షకు 3 పేపర్లు, గ్రూప్ 2 పరీక్ష 4 పేపర్లు పెద్ద ఎత్తున సభ్యులు ఉన్న నేపథ్యంలో రీజనల్ కో ఆర్డినేటర్ పరిధిలో స్ట్రాంగ్ రూమ్ గుర్తించాలని అన్నారు. రీజనల్ కో ఆర్డినేటర్ పరిధిలో అభ్యర్థుల సంఖ్య ఆధారంగా







అవసరమైన మేర స్ట్రాంగ్ రూమ్ ఉండాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్ 3 పరీక్షకు 83 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 10 మంది సీనియర్ జిల్లా స్థాయి అధికారులను నియమించడం జరిగిందని, పరీక్ష కేంద్రాలు పరిశీలించి వెంటనే, అప్ లోడ్ చేస్తామని, 2 స్ట్రాంగ్ రూమ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు, ఈ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పోలీస్, రెవిన్యూ, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించాలి

**వంద శాతం గర్భిణీల నమోదు చేయాలి**

**ప్రభుత్వ ఆసుపత్రి లోనే ప్రసవాలు జరగాలి**

**పిహెచ్సి లలో మందులు అందుబాటులో ఉండాలి**

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా**

జనగామ అర్బన్, అక్టోబర్ 18, మేజర్ న్యూస్: వైద్య శాఖ కు సంబందించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు శుక్రవారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వైద్య శాఖకి సంబందించిన వివిధ అంశాల మీద అదనపు కలెక్టర్ పింకెష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రివ్యూ చేసారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో అన్ని సబ్ సెంటర్లు, పి హెచ్ సి , జిల్లా ఆసుపత్రిలో ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందిం చాలన్నారు. రోజుకి రెండు పిహెచ్సి ల వైద్య అధికారులతో, ఏఎన్ఎం, ఆశ లతో ఓపి, గర్భిణీ నమోదు తదితర అంశాల లో మెరుగైన సేవలు అందేలా సమీక్షించాలని డీఎంహెచ్ ఓ ను కలెక్టర్ ఆదేశించారు. పిహెచ్ సి వైద్య అధికారులు సబ్ సెంటర్ సిబ్బంది తో రివ్యూ చేయాలన్నారు.వైద్య శాఖ కు సంబందించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి రావాలన్నారు . దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాల లో 1 సంవత్సరం నుండి 15 సంవత్సరాలు గల విద్యార్థులను ఆర్ బి ఎస్ కే టీం క్షుణ్ణంగా పరిశీలించి వారి ఆరోగ్య పరిస్థితుల పైన నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లోనే సాధారణ ప్రసవాలు జరగాలని ప్రయివేట్ ఆసుపత్రి లో అధిక సంఖ్య లో సి సెక్షన్ లు జరుగుతున్నాయని తెలిపారు. దీని మీద వైద్య శాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు . ప్రైవేట్ గైనకాలజిస్ట్ డాక్టర్స్ , సిబ్బంది కి ప్రసూతి సేవలపై ఓరియంటేషన్ ఇచ్చి సాధారణ ప్రసవాలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పీహెచ్సీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని తెలిపారు. సమావేశం లో డి ఎం హెచ్ ఓ డా. డి రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

# నెల రోజుల్లో ఎస్సీ ఎస్టీ పెండింగ్ కేసులన్నీ పరిష్కారం కావాలి

**తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

జనగామ అర్బన్, అక్టోబర్ 18, మేజర్ న్యూస్: జిల్లా లో ఉన్న ఎస్సీ, ఎస్టీ లకు సంబందించిన పెండింగ్ కేసులన్నీ త్వరగా పరిష్కారం అయ్యేలా జిల్లా యంత్రాంగం కృషి చేయాలనీ తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం కలెక్టరెట్ లోని కాన్ఫరన్స్ హల్ లో ల్యాండ్, అట్రాసిటీస్ సమస్య ల పైన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఎస్సీ సంక్షేమ, ఎస్సీ కార్పొరేషన్,రెవెన్యూ, పోలీస్, ట్రైబల్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్బంగా కమిషన్ చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూపెండింగ్ లో ఉన్న ల్యాండ్, అట్రాసిటీస్ కేసులన్నీ నెల రోజుల్లో పరిష్కారం అయ్యే దిశగా కృషి చేయాలన్నారు. స్పెషల్ డ్రైవ్ పెట్టుకొని పెండింగ్ కేసులు లేకుండా వివిధ



శాఖల అధికారులు కసరత్తు చేయాలన్నారు. ప్రతీ ఒక్కరికి చట్టం మీద భయం ఉండాలని, భారత రాజ్యాంగం పట్ల అందరం గౌరవం కలిగి ఉండాలన్నారు. యాక్షన్ ప్లాన్ ప్రకారంగా సివిల్ రైట్స్ డే ని మొక్కుబడిగా కాకుండా గ్రామ సెంటర్ లో మీటింగ్ పెట్టి,చట్టాల మీద ప్రజలకి అవగాహన కల్పించి వారిని చైతన్య పరచాలన్నారు. విజిలెన్స్, మానటరింగ్ కమిటీ సమావేశాన్ని తప్పనిసరిగా ప్రతీ మూడు నెలలకు ఒకసారి నిర్వహించాలన్నారు. ఎస్సీ ,ఎస్టీల పైన సమాన గౌరవం కలిగి ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ జిల్లా లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, ప్రజల సంక్షేమం, హక్కుల పరిరక్షణ



కోసం అలాగే వారి సమస్య లను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. జిల్లాలో మొత్తం 3 నియోజకవర్గాలు ఉండగా పాలకుర్తి నియోజక వర్గంలో ఎస్సీ పాపులేషన్ 18 శాతం ఉండగా, ఎస్టీ పాపులేషన్ 22 శాతం, జనగామ నియోజకవర్గంలో ఎస్సీ 19 శాతం, ఎస్టీ ఎనిమిది శాతం,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో ఎస్సీ లు 25 శాతం ఉండగా ఎస్టీ లు 8 శాతం మంది జనాభా ఉన్నారన్నారు . ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల కి సంబందించిన పేమెంట్ విషయం లో ఎలాంటి ఆలస్యం లేకుండా కేసులకు సంబందించిన ఫైల్ లకు టోకెన్ జనరేట్ చేసి పేమెంట్ చెల్లింపు కోసం ప్రత్యేకంగా ప్రణాళిక పెట్టుకున్నామన్నారు .నిర్దేశిత సమయంలో విజిలెన్స్, మానటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తూ ఎస్సీ, ఎస్టీ సమస్య లను చర్చించి వాటి పరిష్కార దిశగా వివిధ శాఖల అధికారులు కృషి చేస్తున్నారన్నారు. ప్రతీ నెల చివరి వారం అన్ని మండలాల్లో సివిల్ రైట్స్ డే ని నిర్వహిస్తున్నామని, ఆ కార్యక్రమం లో ఎస్సీ ఎస్టీ చట్టాల పైన ప్రజలకు అవగాహన కల్పిస్తున్నమన్నారు.భారతీయ న్యాయ సంహిత ప్రకారం గా ఎస్సీ, ఎస్టీ కేసుల కు సంబందించిన బాదితులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. సమావేశం లో డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, రేణికుంట్ల ప్రవీణ్, లక్ష్మి నారాయణ, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి విక్రమ్, ఎస్సీ కార్పొరేషన్ మాధవిలత, ప్రేమకళ, ఏసీపీ లు,అన్ని మండలాల తహసీల్దార్ లు పాల్గొన్నారు.

# పెట్రోల్ పోసుకొని ఒంటికి నిప్పు

**పాలకుర్తి ఠాణాలో యువకుడి ఆత్మహత్యా యత్నం**

**కాపాడబోయిన ఎస్ఐ కానిస్టేబుల్ కు గాయాలు**

పాలకుర్తి, అక్టోబర్ 18, మేజర్ న్యూస్: పోలీస్ స్టేషన్‌లో ఓ యువకుడు ఒంటి పై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్యకు యత్నించారు. ఈ ఘటన జనగామ జిల్లా పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం పాలకుర్తి మండలం కొండాపురం గ్రామ శివారు మేకల తండాకు చెందిన లకావత్ శ్రీను, రాధిక దంపతులకు కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే శ్రీను ఇటీవల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అయితే తన కేసును పోలీసులు పట్టించుకోవడం



లేదని మనస్తాపంతో ఠాణా కు వచ్చాడు. హఠాత్తుగా ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. శ్రీను ను కాపాడబోయిన ఎస్సై కు, కానిస్టేబుల్ రవీందర్ కు గాయాలయ్యాయి.. బాధితుని ఆసుప్రతికి తరలించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# ఉపాధి అవకాశాలు కల్పనకే ఏటీసీ కేంద్రాలు

### కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో

### ఉపాధి కల్పన శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సంజయ్

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: యువతకు ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయంగా అడ్వానస్డ్ ట్రైనింగ్ కేంద్రాలు ద్వారా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ తెలిపారు. శుక్రవారం హైదరాబాదు నుండి ఉపాధి కల్పన శాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్యతో కలిసి అడ్వానస్డ్ ట్రైనింగ్ కేంద్రాల్లో అడ్మిషన్స్ ప్రక్రియ నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు ఏటీసీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఉపాధి ఉన్న కోర్సులను అధ్యయనం చేసి అడ్వానస్డ్ కోర్సులను ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 31వ తేది వరకు అడ్మిషన్లు కు గడువు పెంచినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అధునాతన శిక్షణా కేంద్రాల్లో అడ్మిషన్లు ప్రక్రియ పర్యవేక్షణకు డిపిఓ, డిఆర్డిఓలను ప్రత్యేక నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. భూపాలపల్లి లో నిర్మిస్తున్న ఆధునిక శిక్షణ కేంద్రం నిర్మాణం బేస్మెంట్ స్థాయిలో ఉన్నదని తెలిపారు. కాటారంలో కేటాయించిన భూమి అణువుగా లేదని అందువల్ల నిర్మాణం న్యాయం జరిగే అవకాశం ఉన్నందున పనులు జరగడం లేదని ప్రత్యామ్నాయ భూమి కేటాయిం పుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతమైన ఈ జిల్లాకు అధు నాతన శిక్షణ కేంద్రాల ద్వారా యువతకు శిక్షణా కార్యక్రమాలు అత్యంత




ముఖ్యమని తెలిపారు.ఈ కేంద్రాల్లో నిర్వహించబడే శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు ప్రాథమిక ఆవశ్యకతల నుంచి ప్రారంభించి ప్రొఫెషనల్ స్థాయికి చేరేవిధంగా శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్,ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్టిసన్ యుసింగ్ అడ్వానస్డ్ టూల్స్, బేసిక్ డిసైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్ (మెకానికల్), అడ్వానస్డ్ సిఎన్సి మేషనింగ్‌టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ వంటి ఆరు అధునాతన కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. https:/iti.telangana.gov.in ఆన్లైన్లో దరఖాస్తు చేయాలని విద్యార్థులకు సూచించారు.ఇతర వివరాలకు మొబైల్ నెంబర్ 8985100563 నంబర్ కు కాల్ చేసి కానీ సమగ్ర సమాచారం తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడ్వానస్డ్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ జామ్ నాయక్ పాల్గొన్నారు.






# మృతురాలి కుటుంబానికి పరామర్శ

### నివాళులర్పించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్



చెన్నారావుపేట అక్టోబర్ 18 (సూర్య మేజర్ న్యూస్): మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ పరామర్శించారు.మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన పడిదం కట్టస్వామి ఆర్ఎంపి వైద్యుడిగా సేవలందిస్తూ గుండెంగ గ్రామంలో స్థిరపడ్డారు.గత కొన్ని రోజులుగా ఆయన భార్య పడిదం నవనీత అనారోగ్యానికి గురై గురువారం మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని స్వంత గ్రామమమైన అక్కల్ చెడకు తీసుకువచ్చారు. శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఆమె మృతదేహంపై పూలమాలవేసి అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, తూటి రమేష్, మాజీ వైస్ ఎంపీపీ గుగులోతు భరత్, బోనగిరి సారయ్య, బాదావత్ వీరు నాయక్, బాదావత్ పెద్ద వీరు, భూక్య సురేష్, ముత్యం భద్రయ్య, పెద్దమ్మల రాజేందర్, లావుడ్య వెంకన్న, భూక్య రవి, ఆకుల అశోక్, షేక్ ఖయాజ్, ఒంటరి బాబు, ఒంటరి రాజు, పడిదం కట్టస్వామి, కరెడ్ల శివ, ఇస్లావత్ రాంచంద్రు, బోనగిరి ప్రశాంత్, బాదావత్ సంతోష్, బాదావత్ సురేష్, సంతోష్, సతీష్, బాణోత్ రవి, నాయిని రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ కాటన్ మిల్ ఎదుట అప్పులు ఇచ్చిన బాదితుల ధర్నా

### ఎస్ఐ చొరవతో తాత్కాలికంగా ఆందోళన విరమించిన రైతులు

చిట్యాల అక్టోబర్ 18 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కాకతీయ కాటన్ మిల్ ఎదుట మిల్ యజమానికి అప్పులు ఇచ్చిన బాధ్యత రైతులు అకస్మాత్తుగా ఆందోళనకు దిగారు. మండల కేంద్రంలోని కాకతీయ కాటన్ మిల్లు యజమాని ఏడు సంవత్సరాల క్రితం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు లో సుమారు సుమారు కోటి 50 లక్షలు అప్పు తీసుకొని కాటన్ మిల్ నడిపించాడు. బ్యాంకుకు చెల్లించాల్సిన డబ్బులు కట్టకపోవడంతో రెండు సంవత్సరాల క్రితం యూనియన్ బ్యాంక్ వారు కాటన్ మిల్లు ను సీజ్ చేశారు. కాగా సీజ్ చేసిన కాటన్ మిల్ యజమానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 70 మంది రైతులు పత్తిని విక్రయించగా అట్టి డబ్బులను తిరిగి చెల్లించలేదు. రెండు సంవత్సరాల క్రితం యూనియన్ బ్యాంకు టెండర్లకు పిలువగా జమ్మికుంటకు చెందిన ఒక మిల్లు వ్యాపారి కొనుగోలు చేశాడు. సుమారు మూడు కోట్ల పైగా





యూనియన్ బ్యాంక్ కి చెల్లించిన జమ్మికుంట కు చెందిన వ్యాపారి మిల్లు లో మరమ్మతు పనులు చేస్తున్నాడు. విషయం తెలుసుకున్న బాధ్యత రైతులు కొన్ని సంవత్సరాలుగా మిల్లు యజమాని తోట ప్రసాద్ ను డబ్బుల విషయం అడుగుతే రేపు మాపంటూ కాలం వెళ్ళబుచుతున్నాడు. శుక్రవారం బాధిత రైతులు ఆకుల రవీందర్, గోవపగాని సదానందం, కోటపాటి శ్రీనివాస్, కోడెల రవీందర్, ర్యాగం భాగ్యమ్మ, లడే సుమలత, యాదలక్ష్మి, సాదుల రాజు, చిలుకల రాజయ్య, సదానందం, అల్లం రామయ్య, మాచర్ల సంజీవ్, కోటపాటి సాంబయ్య, లక్ష్మయ్య, చింతకుంటరామయ్య పల్లి గ్రామానికి చెందిన కొత్తూరు నరసింహారెడ్డి, జూకల్ గ్రామము చెందిన భాషబోయిన రాయకుమురు, మార్త అశోక్, తిరుమలాపూర్ గుంటూరు పల్లి వివిధ గ్రామాలకు చెందిన సుమారు 25 మంది రైతులు మిల్ ఎదుట ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ బాధిత రైతులతో మాట్లాడారు. పత్తి అమ్మిన డబ్బులు మాకు ఇప్పించాలని, లేని యెడల కొనుగోలు చేసిన పత్తి వ్యాపారికి మేమే డబ్బులు ఇస్తామని, ఆ మిల్లును మాకు ఇప్పించాలని బాధిత రైతులు ఎస్ఐని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రావణ్ కుమార్ రైతులతో మాట్లాడుతూ సోమవారం లోగా ఇరువురి వ్యాపారస్తులను పిలిపించి సమస్య పరిష్కారం చేస్తానని చెప్పడంతో రైతులు ధర్నా విరమించారు.

# టియుసిఐలో ఐఎఫ్ టియు విలీన పోస్టర్ ఆవిష్కరణ

## 20న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే విలీన సభను జయప్రదం చేయాలి

## ఐఎఫ్ టియు జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు

చెన్నారావుపేట అక్టోబర్ 18 (సూర్య మేజర్ న్యూస్): ఈనెల 20న ఆదివారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే విలీన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్ టియు జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు అన్నారు. ఐఎఫ్ టియును టి యు సి ఐ లో విలీనం చేసే విలీన సభకు సంబంధించిన గోడ పోస్టర్లను శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 20న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరిగే సభను జయప్రదం చేయాలన్నారు. 14 రాష్ట్రాల్లో సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టియుసిఐలో ఐఎఫ్ టియుని విలీనం చేసి కార్మికుల హక్కుల కోసం, దేశవ్యాప్తంగా కార్మిక వర్గంపై దాడి తీవ్రమవుతున్న తరుణంలో ఈదాడిని ఎదుర్కొనేందుకు దేశంలో ఒక బలమైనటువంటి కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని, కార్మిక హక్కుల కోసం బలమైనటువంటి ఉద్యమాలను నిర్వహించి కార్మికులకు అండగా నిలవాలని మోడీ, ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలన్నారు. అలాగే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికులను కడు బానిసలు చేసే ఈ లేబర్ కోడ్ ను అమలు చేయకుండా దేశవ్యాప్తంగా బలమైన ఉద్యమాలు చేసి



కార్మిక హక్కులను కాపాడుకోవాలనే లక్ష్యంతో టియుసిఐలోకి ఐఎఫ్ టి యును విలీనం చేస్తున్నట్లు తెలిపారు. విలీన సభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టియు డివిజన్ కమిటీ నాయకులు బానోత్ జవహర్ లాల్, మోతె వీరారెడ్డి, వల్ల ఉప్పలయ్య , మదాసి శ్రీను, గుపతి భిక్షపతి, ఉప్పుల రాజు, యండి. పాషా, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు మరమ్మత్తు పనులు చేపడుతున్న ఏటూర్ నాగారం పోలీసులు

ఏటూరు నాగారం అక్టోబర్ 18. మేజర్ న్యూస్. సూర్య: మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ నుండి ఐటిడిఏ కార్యాలయం మూల మలుపుల వరకు జాతీయ ప్రధాన రహదారి అధ్వానంగా గుంతల మయంగా మారడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు శుక్రవారం ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో. అద్వానంగా గుంతల అమాయమైన రోడ్డు మరమ్మత్తు పనులు కంకరతో గుంతలు పూడ్చివేసి ఏటూర్ నాగారం పోలీసులు మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమద రహిత జిల్లాగా ఉంచడం కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారు. ఇప్పటికీ చాలాసార్లు రోడ్లపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో ఇట్టి గుంతలను పూడ్చడం జరిగింది పోలీసు వారి సేవలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు గ్రామ పెద్దలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## యుజిసి నెట్ ఫలితాల్లో

# అర్హత సాధించిన పడిదం



చెన్నారావుపేట అక్టోబర్ 18 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన పడిదం సాంబయ్య- రేణుక దంపతుల కుమారుడు కవి, గాయకుడు పడిదం రాజేందర్ యుజిసి నెట్ ఫలితాల్లో అర్హత సాధించాడు. దేశవ్యాప్తంగా నిర్వహించిన యుజిసి నెట్ ఫలితాల్లో 300 మార్కులకు గాను 142 మార్కులు సాధించి విజయం సాధించాడు. దీని ద్వారా ఇతను డాక్టరేట్ పిహెచ్ డి, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిగ్రీ లెక్చరర్, జూనియర్ లెక్చరర్ రాసుకోవడానికి అర్హత సాధించినట్లు తెలిపాడు యుజిసి నెట్ ఫలితాలలో అర్హత సాధించిన రాజేందర్ ను అతని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# మహా అన్న ప్రసాదం



మంగపేట, అక్టోబర్ 18, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని రమనక్కపేట చర్చి కాలనీలో బతుకమ్మ తిరుగువారం సందర్భంగా మహా అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 200 మందికి అన్న ప్రసాదం పంపిణీ చేసినట్టు బతుకమ్మ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంకతి సాంబయ్య, బోనుగు వెంకటేశ్వర్ రావు, ఇందారపు లక్ష్మణ్ మరియు బతుకమ్మ కమిటీ సభ్యులు చెట్టుపల్లి రామకృష్ణ, చెట్టుపల్లి సోమరాజు, తోడేటి నవీన్, చెట్టుపల్లి లవకుమార్, ఇప్ప సమ్మయ్య, ఇల్లందుల సాంబయ్య, చింతలపల్లి శ్రీను, చెట్టుపల్లి కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డు చింతలపల్లిలో

# సీసీ కెమెరాల ఏర్పాటు



గీసుగొండ అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య)మండలం లోని బొడ్డుచింతల పల్లి గ్రామంలో మాదిరెడ్డి రాకేష్ తన సొంత ఖర్చులతో 15 సీసీ కెమెరాలను ఏర్పాటు చేపించారు.కార్యదర్శి కళ్యాణి,మాజీ సర్పంచులు పోగుల యుగేందర్, హరికృష్ణ,గ్రామ పెద్దలు కేదాసి మోహన్,కే.భాస్కర్ ,నరేందర్ ,రవీందర్ శేఖర్ రెడ్డి ,అశోక్ ,రాజేష్ నాగరాజు, సాంబయ్య,బండిరాజు ,సంజీవులు, దేవేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించినఅత్తి కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



పర్వతగిరి (అక్టోబర్ 18 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన పంతంగి ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అత్తి కుమారస్వామి వడ్లకొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజు గౌడు వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు, పట్టాపురం రాజు, జుట్టుకొండ రాజు, నరుకుడు రవి మండల ఎస్సీ సెల్ కన్వీనర్, వల్లందాస్ నరసయ్య వడ్లకొండ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రంగు కుమారస్వామి, మోడం రమేష్, పట్టాపురం కొమురయ్య, బైరి ఎల్లేష్, జుట్టుకొండ దేవేందర్, బిక్షపతి, వీరయ్య వేణు వెంకటేష్ అనిల్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## పారా ఒలంపిక్స్ విజేత దీప్తి జీవంజిని సన్మానించిన పలు సంఘాల నాయకులు



పర్వతగిరి (అక్టోబర్ 18) సూర్యా న్యూస్: పర్వతగిరి మండలం లోని కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి జీవంజి ఇటీవల జరిగిన పారఒలంపిక్స్ లో కాంస్య పథకం విజేతగా విజయం సాధించడం తోఘనంగా సన్మానం శుక్రవారం రోజున మండలానికి చెందిన వివిధ పార్టీ నాయకులు దీప్తి నివాసంలో ఆమెకు శాలువా తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజులలో కూడా ప్రపంచ స్థాయిలో విజేతలుగా నిలవాలని దీప్తిని ఆశ భావం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరస య్య ఆర్.ఎస్.పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మాజీ జంగిలి భాస్కర్. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరకుడు రవీందర్ బి ఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్. టిఆర్ఎస్ నాయకులు చిన్న పెల్లి దేవేందర్. సతీష్ తదితరులు పాల్గొన్నారు

## రైల్వే ట్రాక్ దాటుతూ వివాహిత మృతి



నెక్కొండ, అక్టోబర్ 18: మృతురాలు కంటే తిరుపతమ్మ భీ/గా గురువయ్య ,50 సంవత్సరాలు, బెస్త, కూలి పని ఖ/గా గేటుపల్లి గొల్లపల్లి, నెక్కొండ మండలం, వరంగల్ జిల్లా. మృతురాలు పత్తి వేరుటకు కూలి పనికి వెళ్ళుటకు జుర్ఖురా 403/ఇ 6 ఆ రైల్వే ట్రాక్ నెక్కొండ ఏలూగురు రైల్వే స్టేషన్ల మధ్య రైలు పట్టాలు దాటుతుండగా గోకాఆఖీర్గా వాచాఛీట రైలుబండి ప్రమాదవశాత్తు ఢీ కొనడం వలన తల కు గాయమై కుడికాలు పాదం తెగి ,ఇతర శరీర భాగాలకు రాపిడి గాయాలై ఆ ట్రాక్ మధ్యన పడి అక్కడికక్కడే చనిపోయినది.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పై ఏసిపి విచారణ



హసన్పర్తి, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య) రెండు రోజుల క్రితం హసన్పర్తి మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికులను కులం పేరుతో దూషించిన చెన్నూరి శ్రీనివాస్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయింది. దీనిపై సిఐటియు ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. ఇట్టి కేసు విచారణకై శుక్రవారం హసన్పర్తిలో కాజీపేట ఏసీబీ తిరుమల్, హసన్పర్తి సిఐ చేరాలు, ఎస్సై దేవేందర్ ల ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. సంఘటన జరిగిన ప్రదేశంలో సాక్షులను, చుట్టూ ప్రక్కల వారిని పిలిపించి పారిశుద్ధ్య కార్మికులతో జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటున్నామని ఏసిపి తెలిపారు.

## కళా ఉత్సవ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన కస్తూర్బా విద్యార్థిని



చెన్నారావుపేట అక్టోబర్ 18 (సూర్య మేజర్ న్యూస్): కళా ఉత్సవ పోటీల్లో చెన్నారావుపేట కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. శుక్రవారం హనుమకొండలోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ హై స్కూల్ లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉత్సవ పోటీల్లో కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థిని అనూష సోలో సింగింగ్ పోటీల్లో జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి తెలిపారు. జిల్లా స్థాయిలో రెండవ స్థానాన్ని సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని అనూషను జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఇతర జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రశంస పత్రాన్ని అందించి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను, గైడ్ టీచర్ తేజస్విని, పల్లవిలను కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతితో పాటు ఉపాధ్యాయులు షాహీన, రజిని, రజిత, రాజ్యలక్ష్మి, యశోద, సుమలత, కమల, కవిత, ఉమ, సుజాత, రజిత, స్వప్నలు అభినందించారు.

# సుజాత విద్యానికేతన్ హై స్కూల్లో ప్రపంచ హ్యాండ్ వాషింగ్ డే



హసన్పర్తి ,అక్టోబర్ 18 ,మేజర్ న్యూస్ (సూర్య ): 66వ డివిజన్ హసన్పర్తి సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల యందు పర్యావరణ మిత్ర, ఎన్జిసి యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆకుతోట శాంతారాం కర్ణ గారు మాట్లాడుతూ ..మన పాఠశాల యందు పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే నిర్వహించడం జరుగుతున్నదన్నారు. మొట్టమొదటిగా గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే ని 2008 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం జరిగినదన్నారు. సుమారు 120 మిలియన్ల పిల్లలు 70 దేశాలు ఈ హ్యాండ్ వాషింగ్ డే ప్రాముఖ్యతను గుర్తించి అంతర్జాతీయ సంస్థలను, ఎన్జీవోలను, పౌర సమాజాన్ని భాగస్వామ్యం చేసి పెద్దలు ,పిల్లలకు చేతుల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరుగుతున్నదని తెలిపినారు. ఈ సంవత్సరము ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం అంశం పరిశుభ్రమైన చేతులు ఇప్పటికీ ఎందుకు ముఖ్యమైనవి అనే అంశంపై అవగాహన కార్యక్రమం మరియు ఈ చేతుల పరిశుభ్రము ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమని అనేక సూక్ష్మజీవులు వ్యాధులను నివారించడంలో చేతులు కడుక్కోవడం పాత్ర గురించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపినారు. చేతుల పరిశుభ్రత కార్యక్రమం ద్వారా అతిసారం, న్యూమోనియా, శ్వాసకోశ వ్యాధులు నాలుగో వంతు తగ్గించడం, డయేరియా 23 శాతం నుండి 40%, జీర్ణకోశ వ్యాధులు 29 శాతం నుండి 57 శాతం, జలుబు శ్వాస కోశ వ్యాధులు 16% నుండి 21 శాతం వరకు తగ్గించడం జరిగినదన్నారు. నీటితో చేతులు కడుక్కోవడం పెద్ద సమస్యగా అనిపించకపోవచ్చు కానీ అపరిశుభ్రమైన చేతుల వలన వివిధ రకాల వ్యాధులు వ్యాపిస్తాయి .సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ సి డి సి ప్రకారము ప్రతి మూడు కేసులలో ఒక డయేరియా అనారోగ్యాలు మరియు ఐదు శ్వాస కోశ ఇన్ఫెక్షన్లకు ఒకటి ఈ చేతులు శుభ్రం చేసుకోవడం ద్వారా నివారించవచ్చునని తెలిపినారు. కోవిడ్ 19 సమయంలో చేతుల శుభ్రత ప్రాముఖ్యం ప్రపంచవ్యాప్తంగా తెలిసినదని ప్రతి గంటకు శానిటైజర్ ఉపయోగించి చేతులను శుభ్రం చేసుకోవడం జరిగినదని వివరించారు. విద్యార్థులుగా మీరు ఈ డయేరియా శ్వాసకోశ వ్యాధుల నివారణకు భోజనానికి ముందు భోజనం తరువాత సబ్బుతో శుభ్రంగా చేతులను కడుక్కోవాలని మన పాఠశాల యందు ప్రతి సంవత్సరము ఈ గ్లోబల్ హ్యాండ్ వాష్ డే ను నిర్వహిస్తున్నామని తెలిపినారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల క్రాఫ్ట్ డ్రాయింగ్లతో చేతుల పరిశుభ్రత పై ప్రాజెక్టులు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ. వెంకటేశ్వర్లు, ప్రవీణ్, రాధాకుమారి, సబిహ బేగం, వై. అరుణ, సిహెచ్ సంధ్య, జి సంధ్య, సుచిత్ర, సుధారాణి, ప్రవళిక, దేవిక, సరిత, భవానిలు పాల్గొన్నారు.

# ప్రతిభను వెలికి తీసేందుకే కళా ఉత్సవ్



## జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్



భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 19 మేజర్ న్యూస్: విద్యార్థుల్లో కలలను వెలికి తీసేందుకే కళా ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ అన్నారు. జిల్లాలో జిల్లాస్థాయి కళా ఉత్సవ పోటీలు 2024 శుక్రవారం క్వాలిటీ కోఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్ అధ్యక్షతన ప్రారంభమయ్యాయిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో పాటు గ్రామీణ పాఠశాలల్లో విద్యార్థులు చదువుతోపాటు వివిధ కళల్లో రాణిస్తూ ఉంటారని సరైన వేదిక ప్రోత్సహించే వారు లేక ప్రతిభ మరుగున పడుతుందని అన్నారు.ఇలాంటి వారి కోసమే ఎస్సీఈఆర్టీ, తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్ తో కలిసి కళా ఉత్సవ్ పేరుతో పోటీలు నిర్వహిస్తోందని, నవంబర్ లో రాష్ట్రస్థాయిలో ఈ కళా ఉత్సవాలు జరుగుతాయన్నారు అనంతరం బహుమతి ప్రధానం చేశారు రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థుల వివరాలు.గాత్ర సంగీతం – ఎన్ వర్షు టిఎస్ టి డబ్ల్యూ ఆర్ ఎస్ గరల్స్ చిట్యాల వాయిద్య సంగీతం – ఎం సాత్విక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం నృత్యం –కే బిందూజ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జడలపేట్ దృశ్య కళలు –ఎం జగదీశ్వర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణపురం సంప్రదాయ కథలు చెప్పడం – సిహెచ్ శివకుమార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీనాజీపేటథియేటర్ ఆర్ట్ –ఎం రాంచరణ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జగ్గయ్యపేట లు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మాచర్ల శ్రీధర్, ఏ సి జి ఈ మంధల రవీందర్ రెడ్డి , ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్ , సిఎంఓ సామల రమేష్, పరీక్షల సహాయకులు కుసుమ కృష్ణమోహన్, న్యాయ నిర్ణేతలు శశిరేఖ, జగతి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తక్కువ తేమశాతం కలిగిన పత్తిని సీసీఐ కి తీసుకురావాలి

### మార్కెట్ చైర్ పర్సన్ జులుకుంట్ల లావణ్య

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్18,మేజర్ న్యూస్(సూర్య):రైతులుతక్కువ తేమ శాతం కలిగిన అలాగే శుభ్రంగా ఉన్నటువంటి పత్తినిమాత్రమే సీసీఐ కి తీసుకువచ్చి క్వింటాకు రూ. 7521 వేలు గిట్టుబాటు ధరను పొందాలని వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ జులుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి తెలిపారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామంలోని శివసాయి కాటన్ ఇండస్ట్రీస్ లో శ ఏర్పాటు చేసిన సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ చైర్ పర్సన్ లావణ్య శిరీష్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీఐ కి పత్తిని అమ్ముకునే రైతులు 8 శాతం తేమ మించకుండా నాణ్యత ప్రమాణాల ప్రకారం పత్తిని సీసీఐ కి తీసుకురావాలని తెలిపారు.8 శాతం కంటే ఎక్కువ తేమ ఉంటే ప్రతి ఒక్క శాతానికి రూ 75.21 చొప్పున ధర తగ్గుతుందని






తెలిపారు.గిట్టుబాటు ధరను పొందాలంటే ఖచ్చితంగా ఆధార్ నెంబర్ కలిగి ఉన్నట్లు రుజువును సమర్పించాలని పేర్కొన్నారు.అలాగే వేలి ముద్ర (బయోమెట్రిక్) విధానం ద్వారా ఆధార్ ను ప్రమాణీకరణ చేయించుకోవాలని తెలిపారు.పత్తిపైన నీళ్లు చల్లడం వలన పత్తి రంగు మారి నాణ్యత దెబ్బతింటుందన్నారు.నీళ్లు చల్లిన పత్తిని సీసీఐ వారు కొనుగోలు చేయరాని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నూకల ఐలయ్య,మార్కెట్ సెక్రెటరీ జన్ను భాస్కర్,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు మాచర్ల కుమారస్వామి,నీల వెంకటేశ్వర్లు,మారపాక వసంత్,బాస్కుల కిరణ్,గోలి శ్రీనివాస్,భూక్య సురేష్,వెల్మజాల రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కేశిరెడ్డి లక్ష్మారెడ్డి, ఇల్లందుల బాబు,సెంటర్ ఇంచార్జ్ బత్తుల తిరుపతి రెడ్డి,ఇండస్ట్రీస్ యజమాని మనోహర్,మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి నిధులు కేటాయిస్తా

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన గౌడ సంఘం నేతలు

గణపురం అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన రేణుక ఎల్లమ్మ దేవాలయానికి నిధులు కేటాయిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇచ్చారు. శుక్రవారం గణపురం నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం నాయకులు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసి రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి సొంత నిధులలో రూ. 20 లక్షల మంజూరు చేస్తానని గౌడ సంఘం నేతలకు హామీ ఇచ్చారు. ఆలయ నిర్మాణానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గండ్రకు గణపురం గౌడ సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం గౌడ సంఘం అధ్యక్షులు మాదాసు రవి గౌడ్ ఉపాధ్యక్షుడు మండ రవికుమార్ కార్యవర్గ సభ్యులు పల్లె రమేష్, పల్లె సదయ్య పోశాల రాజయ్య రావుల అశోక్ అరెల్లి కుమార్ గౌడ్ మొగిలిపాక శ్రీనివాస్ మాదాసు అర్జున్ గౌడ్ లతో పాటు మాజీ గౌడ



సంఘం అధ్యక్షులు గౌరవ పెద్దమనుషులు పాల్గొన్నారు.

# అక్కల మాధవ్ మాదిగ మరణం ఎమ్మార్పీఎస్ కు తీరని లోటు

### ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్

టేకుమట్ల అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ మండల నాయకులు అక్కల మాధవ్ మాదిగ అకాల మరణం ఎమ్మార్పీఎస్ కు తీరని లోటు అని ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్.పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా అక్కల మాధవ్ మాదిగ పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా వారు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్కల మాధవ్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో చురుకైన





పాత్ర పోషించేవాడని, ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో మరణించడం చాలా బాధాకరమని, అక్కల మాధవ్ మాదిగ అకాల మరణానికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించి పరామర్శించి, ప్రగాఢ సానుభూతివారు తెలిపారు. అక్కల మాధవ్ మాదిగ కుటుంబానికి ఎల్లవేళలా ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని వారు అన్నారు. ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు అక్కల మాధవ్ మాదిగ శవయాత్ర లో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి, సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల ఇన్చార్జులు రేణి కుంట్ల శంకర్ మాదిగ, దూడపాక శ్రీనివాస్ మాదిగ, రామ్ రామ్ చందర్ మాదిగ, బీఎస్పీ మాజీ మండల అధ్యక్షులు సంగి రవి, ఆకినపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్తో రైతు మృతి



పర్వతగిరి (అక్టోబర్ 18 )సూర్యా న్యూస్: విద్యుదాఘాతం తో రైతు మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని కల్లెడ గ్రామంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు బాల్య కోమారస్వామి సమీపంలోని తన పొలం లో పొలానికి నీరు పారించేందుకు వెల్లగా బోరు వద్ద వైరు ఊడిపడడం వల్ల విద్యుత్ షాక్ గురైనట్లు స్థానికులు తెలిపారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ



టేకుమట్ల అక్టోబర్ 18 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని రాఘవాపూర్ గ్రామానికి చెందిన అక్కల మాధవ్ ఇటీవల అనారోగ్యానికి గురై గురువారం మరణించగా విషయం తెలుసుకున్న టేకుమట్ల మండలం మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి మృతికి గల కారణాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని పరామర్శించి ప్రగాఢ సానుభూతిలిపి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మండల నాయకులు కొండ్ర ఓదేలు, తదితరులు పాల్గొన్నారు.

# యువత ఆర్థికంగా ఎదగాలి

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి



చెన్నారావుపేట అక్టోబర్ 18 (సూర్య మేజర్ న్యూస్): యువత ఆర్థికంగా ఎదగాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డిలు అన్నారు. మండలంలోని పాత ముగ్ధుంపురం గ్రామానికి చెందిన పోలెపల్లి బిక్షపతి, నాగరాజులు చెన్నారావుపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన సెలూన్ షాపును వారు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత వ్యాపార రంగాల వైపు దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ యూత్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖయాజ్, కరెడ్ల శివ, పటాన్ యాకూబ్, పోలెపల్లి పద్మ, మాచర్ల రవికుమార్, సుస్మిత, సొన్నాయిల ప్రజేష్, అనూష, పోలెపల్లి వర్షిని, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని అంతం చేయాలి

## - డా.గుగులోత్ రవి



మరిపెడ,అక్టోబర్ 18,మేజర్ న్యూస్(సూర్య):క్షయ వ్యాధిని అంతం చేయాలని మరిపెడ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి అన్నారు.శుక్రవారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ(టీబి )వ్యాధి నిర్ధారణ కొరకు 2 వారాలు నుండి తగ్గని దగ్గు,జ్వరం ఉన్నవారి నుండి మండలంలో ఉన్న గ్రామాల నుండి తేమడా (కళ్ళే )44 శాంపిల్స్ తీసుకున్నట్లు వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి తెలిపారు.ఈ శాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపి టీబి నిర్ధారణ అయితే 6 నెలలు ఉచిత చికిత్స మరియు రూపాయలు 500 పారితోషకం అందజేస్తారని తెలిపారు.అదేవిదంగా మండలం లో టీబిని అంతం చేయడం కొరకు వయోజన బీసీజీ వాక్సిన్ కోసం ఇప్పటికే సర్వే చేయడం జరిగిందని త్వరలో వారందరికీ బీసీజీ వాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ రవి తెలిపారు.ఈ కార్యక్రమం లో సూపెర్వైజర్ సుదర్శన్,ఆచార్యులు,ల్యాబ్ టెక్నీషియన్ అనిత, రవికుమార్,హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య,ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో గురుకులాలకే పెద్ద పీఠ





**- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

**- విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి**

తొర్రూర్ అక్టోబర్18 మేజర్ న్యూస్ (సూర్య),తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల, మరియు మైనారిటీ సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన లిస్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి.హాస్టల్లోన్ని తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందినీ అడిగి తెలుసుకొన్ని పాఠశాలలోని సదుపాయాల చెత్త,మరుగు దొడ్ల,నిర్వహణజసీజనల్ జ్వారాలు,తీసుకోవలసిన జాగ్రత్తల పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్ని,విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్న లిపాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి.కార్యక్రమం లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని,విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు, విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులను మందలించారు,సీజనల్ జ్వారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు, తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి వెంట మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్యవైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్ బిజ్జల అనిల్ కుమార్ ముఖ్య నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటరు నమోదు ఫామ్స్ అందజేత



కేసముద్రం,అక్టోబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు పొదిల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉప్పరపల్లి,కల్వల జడ్పీ హై స్కూల్స్,మోడల్ స్కూల్ ను సందర్శించి ఉపాధ్యాయులకు ఓటరు నమోదు ఫామ్స్ ఇచ్చి నమోదు చేసుకోవాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల మండల కన్వీనర్ గాంతి వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వర చారి పాల్గొన్నారు.

# సబ్ జైలును సందర్శించిన డి.ఐ.జీ మాధారపు సంపత్ కుమార్





మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ సబ్ జైలును తెలంగాణ జైళ్ల శాఖ డీఐజీ మాధారపు సంపత్ కుమార్ శుక్రవారంనాడు సందర్శించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా వచ్చిన డీఐజీ సంపత్ కుమార్ కు వరంగల్ జిల్లా సబ్ జైళ్ల అధికారి విజయ్ దేవ్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జైలు అంతా కలియతిరిగారు. ఖైదీలకు అందిస్తున్న సౌకర్యాలు, జైల్లో అమలు చేస్తున్న పద్ధతుల విషయాలను సబ్ జైలు జైలర్ మల్లెల శ్రీనివాసరావు డిఐజికి వివరించారు. జైల్లో పరిశుభ్రత, పచ్చటి వాతావరణం, ఖైదీల సంక్షేమం పట్ల డీఐజీ సంతృప్తి వ్యక్తంచేశారు. ఖైదీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్ జైలు అధికారులు డీఐజీ సంపత్ కుమార్ కు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలోహాజైలు ఉన్నతాధికారులు పట్టేం భిక్షపతి, సిటిజన్ ఫోరమ్ సభ్యులు శంతన్ రామరాజు సదా నిరంజన్, సిబ్బంది పాల్గొన్నారు.

## చౌటుపర్తి -చర్లపల్లి రోడ్డు మార్గంలో తుమ్మ చెట్ల తొలగింపు





పరకాల రూరల్ అక్టోబర్ 18 మేజర్ న్యూస్:నడికూడ, మండలం చౌటుపర్తి -చర్లపల్లి రోడ్డు మార్గం లో ఎడ్ల బండ్లు, వాహనాల రాకపోకలకు ఆటంకంగా వున్న తుమ్మ చెట్లను మండల పంచాయతీ అధికారి చేతన్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం చౌటుపర్తి పంచాయతీ కార్యదర్శి సాంబశివ రావు గ్రామ పంచాయతీ సిబ్బంది తో జంగిల్ కటింగ్ పనులు చేపట్టి సమస్యలను పరిష్కరించడం జరిగింది. చౌటుపర్తి -చర్లపల్లి మార్గం లో తుమ్మ చెట్లు పెరిగి వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఈ తొలగింపు పనుల వల్ల సమస్య పరిష్కారం అయిందని రైతులు, వాహన దారులు అధికారులకు కృతజ్ఞతలు తెలియ చేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ కాలేరు యాదగిరి..



కేసముద్రం,అక్టోబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి శుక్రవారం మండలంలోని యుపిఎస్ రంగాపురం, ఎంపీపీఎస్ తాళ్లపూసపల్లి, పెద్దమోరి తండ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ పాఠశాలలోని వివిధ రికార్డులను పరిశీలించడంతో పాటు తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వివిధ సబ్జెక్టులలో విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ...ఈనెల 21వ తేదీ నుండి జరగనున్న సమ్మెటివ్-1 పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలు చదువుతున్నారని వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దాలని ఎంఈఓ ఉపాధ్యాయుల కు సూచించారు.చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంఈఓ కాలేరు యాదగిరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్,ప్రమీల, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 12 దాటిన పత్తా లేని వ్యవసాయ శాఖ అధికారులు..!!






**-అన్నదాతలకు అండగా నిలవాల్సిన అధికారులు ఎక్కడ..?**

**- తమ గోడును చెప్పుకునేందుకు వచ్చిన రైతులకు దర్శనమిచ్చిన ఆఫీసు తాళాలు**

**- అయోమయంలో అన్నదాతలు అందుబాటులో లేని అధికారులు..!**

**- నకిలీ విత్తనాలపై సమగ్రమైన చర్యలు తీసుకోవాలి**

**- రైతులకు అందుబాటులో ఉండాలని నిరసన కార్యక్రమం**

బయ్యారం అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు,పంటలన్నీ ఆగమాగం అయి రైతులకు తీవ్ర నష్టాలు సంభవించాయి.అలాంటి ఈ సమయంలో అన్నదాత ఆరుగాలం కష్టం చేసి పండించే పంటలకు నకిలీ పురుగుమందు నకిలీ విత్తనాలు ఇచ్చి దళారులు దండిగా దోచుకుంటున్నారని సమాచారం ఇవ్వడానికి ఇక్కడికి వచ్చిన రైతులకు వ్యవసాయ అధికారి కార్యాలయానికి తాళం వేసి ఉండడం అలాగే సిబ్బంది ఎవరూ లేకపోవడంతో ఒక్కసారిగా ఆశ్చర్యపోయి తమ గోడుని ఎవరికి వెళ్లబుచ్చుకోవాలో అర్థం కాక గంటల సమయం వ్యవసాయ కార్యాలయంలో వేచి ఉన్న అధికారులు ఎవరూ రాకపోవడంతో రైతులు తీవ్ర నిరుత్సాహానికి గురయ్యారని వారన్నారు. ఈరోజు సెలవు దినం కూడా కాదని,అయినా అధికారులు ఎందుకు కార్యాలయానికి రాలేదో అర్థం కావట్లేదు అని ఇలా అధికారులు తమ విధులను దుమ్మా కొట్టడంపై స్థానిక రైతులు తీవ్రంగా మండిపడ్డారు. కొందరు రైతులు పంట నష్ట పరిహారం కోసం వస్తే మరి కొందరు రైతులు,రుణమాఫీ విషయంలో కార్యాలయాలకు తరచూ వస్తూ వెళ్తుంటారని ఈ క్రమంలో అధికారులు అన్నివేళలా రైతులకు అందుబాటులో ఉండాలి తప్ప ఇలా కార్యాలయానికి తాళాలు వేసి ఉండడం ఏంటని పలువురు రైతులు కోపోద్రిక్తులయ్యారు. ఇదిలా ఉంటే కొంతమంది మధ్య దళారులు రబీ పంట కోసం ఈ విత్తనాలు బాగుంటాయి ఆ విత్తనాలు బాగుంటాయని నమ్మబలికి అధిక రేట్లకు నకిలీ విత్తనాలను విక్రయిస్తు రైతులను అప్పుల కోరల్లో నెడుతున్నారు, కాబట్టి అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని అన్నదాతకు అండగా,నిలిచి నకిలీ విత్తనాలను పురుగుమందులు అమ్మే వారిపై ఉప్పు పాదం మోపాలని రైతులు డిమాండ్ చేశారు..

**నకిలీ విత్తనాల వల్ల సగం కంకి సగం కర్రే మిగిలింది ఐకేఎంఎస్...**

ఏజెన్సీ ప్రాంతంలో పెద్ద వ్యవసాయం అంటే మొదటిగా గుర్తు వచ్చేది మొక్కజొన్న వ్యవసాయమే,అలాంటి మొక్కజొన్న నకిలీ విత్తనాల వలన తీవ్ర నష్టాలకు గురై చేనులో సగం పంటకంకులైతే సగం ఉత్త చొప్ప బెండ్లుగా పెరుగుతున్నాయి, ఇలా పెరగడం వల్ల రైతు పెట్టుబడి మొత్తం నీరుగారి పోయి చేసిన అప్పు తీర్చలేక వాటికి వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మన దేశం వ్యవసాయక దేశం అని ఎంతో గొప్పగా చెప్పుకునే మనం దేశంలో రైతులకు మాత్రం సరైన గౌరవం దక్కడంలేదు ఎక్కడ చూసినా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుమందులు పెట్రేగిపోతున్నాయి ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఈ నకిలీ విత్తనాల పై కఠిన ఆంక్షలు పెట్టి సరైన చర్యలు తీసుకోవాలని అఖిల భారత రైతుకూలి సంఘం పేర్కొన్నారు..

# ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలి





**డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్న మండల పంచాయతీ అధికారి భాస్కర్...**

పరకాల రూరల్ అక్టోబర్ 18 మేజర్ న్యూస్: ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ రోగాలను తరిమి కొట్టాలని ఇంటి చుట్టూ నీరు నిలువ లేకుండా దోమల బెడద లేకుండా చూసుకోవాలని మండల పంచాయతీ అధికారి భాస్కర్ అన్నారు. శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా పరకాల మండలం నాగారం గ్రామంలో ఏఎన్ఎం సునీత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డ్రైడే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల పంచాయతీ అధికారి భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ఇంటి పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ కుటుంబ సభ్యులకు తగు సూచనలు ఇచ్చారు.ఇంటి చుట్టూ మీరు నిల్వ లేకుండా గడ్డి లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని టైర్లు గాని పనికిరాని ఏ వస్తువులలో నీరు నిలిచిన వాటిని తీసివేయాలని వాటి లో నీరు నిలువడం వలన దోమలు ఎక్కువగా గుడ్లు పెట్టి అవి కుట్టడం వలన కుటుంబ సభ్యులు అనారోగ్య పాలు కావడం ఖాయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్. కారోబార్ శ్రీనివాస్.ఆశా వర్కర్లు కేత.భారతి.పద్మ. పాల్గొన్నారు.

# బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు



గూడూరు అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య): , ఖమ్మం వరంగల్ ,నల్గొండ, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులను బిజెపి మండల అధ్యక్షులు గుండబోయిన మల్లేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున సందర్శించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మేరెడ్డి సురేందర్ మాట్లాడుతూ. ప్రశ్నించే గొంతుక. ప్రభుత్వ ఉద్యోగుల భవిష్యత్తుకై బిజెపి అభ్యర్థికి మద్దతుగా నిలవాలని కోరుతూ నూతన ఓటర్ నమోదు ప్రక్రియలో మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలోని ఉపాధ్యాయులను కలిసి ఓటర్ నమోదు పత్రాన్ని అందించడం జరిగింది ప్రభుత్వ ఉద్యోగులకు భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అండగా ఉంటుందని రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు 10 సంవత్సరాల బారస ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం, మాయమాటలతో ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేస్తూనే ఉన్నాయని కావున మార్పు కోసం ఈసారి బిజెపిని ఆదరించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పడాల నాగరాజు, చింత బాలయ్య, వడ్లకొండ యాకయ్య, సాయిబాబా, లక్ష్మణ్, ధారావత్ లాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలలో ఎంపికైన ఇసంపెల్లి పవన్



నెల్లికుదురు అక్టోబర్18 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని మునగలవీడు గ్రామప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ఇసంపెల్లి పవన్ జిల్లా విద్యాశాఖ క్రవారం జిల్లాస్థాయి సాంస్కృతిక కార్యక్రమాలలో డప్పు వాయిద్యం పాటల పోటీలలో ప్రథమ స్థానంలోగుర్తింపు పొందడంతో జిల్లా స్థాయి అధికారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారని ప్రధానోపాధ్యాయురాలు అన్నారు. ఉపాధ్యాయ బృందం పవన్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యతో పాటుకళలను ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయ బృందానికి పవన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జర్నలిస్టులు ఇండ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలి



## దరఖాస్తు ఫామ్ ను ఆవిష్కరించిన టియూ డబ్ల్యూ జే వరంగల్ కమిటీ

వరంగల్ ప్రతినిధి అక్టోబర్17 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని టి యూ డ బ్ల్యు జే (ఐజేయూ)వరంగల్ కమిటీ నాయకులు తెలిపారు. శుక్రవారం రోజున వరంగల్ జిల్లా జర్నలిస్టులకు సంబంధించిన ఇండ్ల స్థలాల కోసం దరఖాస్తు ఫామ్ ను వరంగల్ మహానగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట టి యు డబ్ల్యు జే(ఐ జె యు) నాయకులతో కలిసి అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు శ్రీరాం రామచందర్,మట్ట దుర్గ ప్రసాద్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షులు రామచందర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం టియుడబ్ల్యూజే (ఐజెయు)జిల్లా శాఖ పక్షాన మీడియా అకాడెమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి ఆదేశానుసారం వరంగల్ లో వర్కింగ్ జర్నలిస్టుల నుంచి ఇళ్లస్థలాలకు సంబంధించి పూర్తి వివరాలు కోరుతూ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం అని తెలిపారు. కింద తెలిపిన ఫార్మాట్ లో అప్లికేషన్ పూర్తి చేసి 27తారీకు నుండి 21వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా యూనియాన్ ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గ ప్రసాద్ కు ఇవ్వగలరని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ ఇ సి మెంబర్ విజయరాజ్,ఐజెయు జిల్లా ఉపాధ్యక్షులు పూర్ణ వెంకన్న ,వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్ల అశోక్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆడేపు సాగర్, ఐ జె యు జిల్లా నాయకులు శ్రీధర్,బాలాజీ నాయక్,గజ్జి సురేష్,అజయ్, అమీర్,శంకర్,కృష్ణ,శ్రీనివాస్, బాబర్,శ్యామ్, పంచకం నరసయ్య, రాజు,ముమెన్,గణేష్, వలిశెట్టి మురళి,కృష్ణ ప్రసాద్, రమేష్,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలి





## -విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి టిజిఎస్పి చైర్మన్ మహేందర్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్18,మేజర్ న్యూస్ (సూర్య):పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని టిజిఎస్పి చైర్మన్ మహేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ త్రీ పరీక్షల నిర్వహణపై చైర్మన్ మహేందర్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిజిఎస్పి చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్, ప్రభుత్వం, అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే గ్రూప్ త్రీ,టూ, పరీక్షలు నిర్వహణకు యంత్రాంగం పూర్తి సిద్ధంగా ఉండాలని, స్ట్రాంగ్ రూములను సిద్ధం చేయాలని, రూట్ మ్యాప్ ల ప్రకారం సిబ్బందిని నియమించి, ఎలాంటి పవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. మూడు పేపర్స్ లకుగానూ నవంబర్ 17, తేదీన ఉదయం, సాయంత్రం, రెండవ రోజు, 18,న ఉదయం ఒక్క పేపర్ లకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, జిల్లాలో (21) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో మహబూబాబాద్ డివిజన్ (13) తొర్రూరు డివిజన్ (8) ఉన్నాయని, జిల్లా వ్యాప్తంగా 7704, మంది పరీక్షలకు హాజరవుతున్నారని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్, రెవెన్యూ, ఆర్సిట సంబంధిత శాఖల సిబ్బందితో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని పరీక్షల నిర్వహణకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని టీజీఎస్పీ చైర్మన్ కు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మహబూబాబాద్, తొర్రూర్, ఆర్డీవోలు అలివేలు,నరసింహారావు, జెఎన్టియూ ప్రిన్సిపల్ బలరాం నాయక్, తహసిల్దార్ భగవాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన గ్రామపంచాయతీ పంపు ఆపరేటర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



గూడూరు అక్టోబర్ 18 మేజర్ న్యూస్( సూర్య): మండల మేజర్ గ్రామపంచాయతీ లో పంప్ ఆపరేటర్ గా పని చేస్తున్న ఎండి మీరా సాబ్ అనారోగ్యంతో శుక్రవారం రోజున మృతిచెందగా వారికి గ్రామపంచాయతీ నుండి దహన సంస్కరణాల కోసం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి శ్వేత పదివేల రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో. , ఎంపీడీవో వీరస్వామి , ఎంపీ ఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు భీమా నాయక్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పరకాల ఎంపీడీవో షష్టిపూర్తి మహోత్సవ వేడుకలు శుభాకాంక్షలు తెలిపిన ఉపాధి హామీ ఉద్యోగులు



పరకాల రూరల్ అక్టోబర్ 18 మేజర్ న్యూస్: పరకాల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు పెద్ది పద్మల షష్టిపూర్తి మహోత్సవ వేడుకలు జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ ఉద్యోగ బృందం మండల ఉపాధి హామీ ఉద్యోగ బృందం హాజరై ఎంపీడీవో కు షష్టిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఇందిర. ఈసీ రజనీకాంత్.టెక్నికల్ లు అసిస్టెంట్ సుమలత. నాగరాజు. కంప్యూటర్ ఆపరేటర్స్ మొగిలి.శ్రీకాంత్.ఫీల్డ్ అసిస్టెంట్లు గద్దం కోమల .చిలువేరు బాబు .కీర్తి రమేష్.జంగిలి సుమన్.తిక్క రమేష్ . ఇనుముల మురళి .పల్లెబోయిన చిరంజీవి. తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట హిందూ స్మశాన వాటికను కాపాడండి





కాజీపేట అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య)కాజీపేటలోని విద్యానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పక్కనే గల హిందూ స్మశాన వాటిక మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ స్థలము. దీనికి వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రహరీ గోడ నిర్మించింది. మరణించిన వారిని స్మశాన వాటికకు తరలించడానికి మున్సిపల్ వాహనం కూడా ఉన్నది. కానీ ఇక్కడ దళారీలు దానిని ఉపయోగించకుండా వారి సొంత రథాలను ఉపయోగించి డబ్బు వసూలు చేస్తుంటారు. ఈ స్మశాన వాటికకు డాక్టర్ విశ్వనాథ్ ఫ్రీజర్ ని అందించారు. దీనిని కూడా దళారీలు ఉపయోగించరు. అక్రమార్కులు అయినా గౌర్రె వారికి కుటుంబానికి సంబంధించిన వాళ్ళు, బొడ్డు కుటుంబానికి సంబంధించిన వారు తరతరాలుగా ఈ స్మశాన వాటికను వాటాలు వేసుకుని, చనిపోయిన వారి తో వ్యాపార లావాదేవీల వలె వ్యవహరిస్తూ అందినంత దోచుకుంటున్నారు. సాధారణంగా హనుమకొండ లోని పద్మాక్షి గుట్ట దగ్గర ఉన్న హిందూ స్మశాన వాటికలో చావు కార్యక్రమాలకు 6000 తీసుకుంటారు. వాహనాన్ని ఉచితంగా పంపిస్తారు. కానీ, కాజీపేట విద్యానగర్ లో గల హిందూ స్మశాన వాటికలో ఒక్క చావుకి 18 వేల నుండి 25 వేల వరకు తీసుకుంటారు. అంతే కాకుండా మద్యం కావాలని, డీజిల్ కోసమని మరికొంత రుసుమును వసూళ్లు చేస్తారు. మున్సిపాలిటీకి 50 రూపాయలు కట్టవలసిన రిసిప్ట్ ని 500 కు కట్టించుకుంటారు. అంత్యక్రియలు అయిపోయాక కూడా డబ్బులు అడుగుతుంటారు. పైగా స్మశానం కట్టడానికి ఎవరైనా మేస్త్రీలు వస్తే వారి దగ్గర నుండి మామూలు వసూలు చేస్తుంటారు. స్మశానం కూడా మేమే కడతామని ఒక్క స్మశానానికి 25 వేల నుండి 40,000 వరకు కూడా వసూళ్లు చేసిన దాఖలు ఉన్నాయి. ఇది పేరుకే స్మశాన వాటిక హిందూ స్మశాన వాటిక కానీ వీరు ఇతర మతాలకు సంబంధించిన వారిని కూడా డబ్బు తీసుకొని ఇక్కడ అంత్యక్రియలు చేస్తుంటారు. ఇంతలా డబ్బు వసూలు చేసిన సౌకర్యాలు మాత్రం గుండు సున్నా. కనీసం కాళ్లు కడుక్కోవటానికి కూడా నీళ్లు ఉండవు. ఈ స్మశాన వాటికలో మున్సిపల్ అధికారులు మగవారు స్నానం చేసుకోవడానికి నల్లాలు, ఆడవారు స్నానం చేసుకోవడానికి గదులు కూడా నిర్మించడం జరిగింది. సమయానికి శుభ్రం చేయకపోవడం వలన ట్యాంక్ లలో నీళ్లు ఉండవు, నల్లాలు పని చేయవు. ఆ గదుల వైపు వెళ్ళటానికి కూడా వీలు లేనంత పిచ్చి చెట్లు మొలచి కనిపిస్తాయి. అంతేకాకుండా ప్రతి సంవత్సరము దీపావళి రోజున ఈ హిందూ స్మశాన వాటికకు వేలాదిమంది వచ్చి స్మశానాలను రంగులు వేసి ఇక్కడ దీపావళిని జరుపుకుంటారు. దీనికోసమని ఇక్కడి దళారులు స్థానిక ప్రజా ప్రతినిధుల దగ్గరికి వెళ్లి స్మశాన వాటిక సౌకర్యాల కోసమని డబ్బులు కూడా వసూలు చేస్తుంటారు.

ఉదాహరణకి 2023వ సంవత్సరము దీపావళి సందర్భంగా అప్పటి బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే దగ్గర 60,000 రూపాయలు, మరో నాయకుడు దగ్గర 40 వేల రూపాయలు తీసుకురావడం జరిగింది. అయినా కూడా లోపల మొలచిన చెట్లు అలాగే ఉన్నాయి. కాళ్లు కడుక్కోవడానికి గాని త్రాగటానికి కానీ నీళ్లు ఏర్పాటు చేయలేదు. కనీసం దూర ప్రాంతాల నుండి వచ్చే వారి కోసం పార్కింగ్ సదుపాయము కూడా చేయలేని అసమర్థులు. కనీసం స్మశాన వాటిక బోర్డులు కూడా రాయించలేని అసమర్థం. చనిపోయిన వారి బంధువుల దగ్గర మాత్రం వసూళ్లకు పాల్పడుతున్నారు. దయచేసి సంబంధిత అధికారులు ఇప్పటికైనా కాజీపేట విద్యానగర్ లో గల హిందూ స్మశాన వాటిక ను అభివృద్ధి చేసి తగిన సదుపాయాలను చేయాలని, ఈ దీపావళి పండుగ లోపు మరమ్మతులు చేయాలని సామాన్యులు కోరుతున్నారు.

# మల్లారెడ్డిపల్లి హైస్కూల్లో బాలల అక్రమ రవాణా నిర్మూలనపై సదస్సు

హసన్పర్తి ,అక్టోబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య). హసన్పర్తి మండలంలోని మల్లారెడ్డిపల్లి జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో శుక్రవారం మానవ , బాలల అక్రమ రవాణా నిర్మూలనపై అవగాహన సదస్సు జరిగినది. ఈ సమావేశానికి జిల్లా ప్రజా పరిషత్తు ప్రధాన ఉపాధ్యాయులు కాంతారావు గారు అధ్యక్షత వహించారు. బాలల అక్రమ రవాణా నిర్మూలనలో ఉపాధ్యాయుల, విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమైనది ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవా సమితి హసన్పర్తి మండల కో ఆర్డినేటర్ ఈసంపెల్లి సుదర్శన్ అన్నారు. సమాజంలో నేర ప్రవృత్తి ఎక్కువగా సోషల్ మీడియా ప్రభావం వల్ల , ఇన్స్టాగ్రామ్ , ఆన్లైన్ గేమింగ్, ఫేస్బుక్, ట్విట్టర్స్, రీల్స్ ద్వారా ఆకర్షితులై, అపరిచిత వ్యక్తుల మూటాల్లోనికి వెళ్లి జీవితాలను భంగపరచుకుంటూ విద్య విధానం నుండి బయటి ప్రపంచంలోనికి వెళ్లి నేర ప్రవృత్తికి పాల్పడుతున్నారు. పిల్లల, స్త్రీల అశ్లీల చిత్రాలను చూస్తూ ప్రవర్తనలో మార్పులు కలిగి అసభ్య ప్రవర్తనకు కారకులు అవుతున్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు బాలల అక్రమ రవాణా మిస్సింగ్ చైల్డ్ పారిపోయిన పిల్లలు అనాథ పిల్లలు మొదలగు వాటి పైన



విద్యార్థులు ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండి వారికి సరైనటువంటి అవగాహన కల్పించి సత్ప్రవర్తన కలిగించాలని కోరారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు పిల్లలు క్రమశిక్షణ, సత్ప్రవర్తన మంచి విద్యార్థి లక్షణాలు, అలవాట్లు,చదువుతో పాటు సమాజ విలువల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, విద్యార్థులు, చైల్డ్ క్లబ్, యూత్ అడ్వకేట్స్ పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం





### -సన్న వడ్లకు ఎం ఎస్ పి తో పాటు 500 బోనస్ ఇవ్వనున్న ప్రజా ప్రభుత్వం
### -రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

కాజీపేట అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య)రైతులు క్షేమంగా ఉండాలి... రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి నాగరాజు తెలిపారు. 44 డివిజన్ పరిధిలోని కడిపికొండ సూర్యకుటిర్ నందు కాజీపేట దర్గా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) వారి ఆధ్వర్యంలో వానకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు దీని కోసం 25వేల కోట్ల నిధులను సమాకూర్చినట్లు తెలిపారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాలు పండించిన 500 బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం, సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోందని అన్నారు, అలాగే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం, గురుకులాలకు సన్న బియ్యం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సన్న వడ్లకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9నెలలలోనే 18వేల కోట్ల రుణాలు మాఫీ చేసినట్లు, మరో 3,4 నెలలలో మరో 12వేల కోట్ల రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని, ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని రాజకీయ పార్టీలు మాట్లాడాలని సూచించారు. 43లక్షల మంది రైతులకు 31వేల కోట్ల రుణాలను మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమనీ అన్నారు. అర్హులైన రైతులందరికి రుణ జరుగుతుందని, ఎవరూ అధైర్యపడవద్దని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళల ద్వారా నిర్వహించాలానే ఐ.కే.పీలు మరియు పాక్స్ వార్ల అధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య, పాక్స్ ఛైర్మన్, డైరెక్టర్స్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు, కాజీపేట ఎమ్మార్వో భావ సింగ్, స్థానిక కార్పొరేటర్స్ జలగం అనిత రంజిత్ రావు, కాజీపేట మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాజారపు స్వామి, సదానందం, పి ఎస్ సి ఎస్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, బట్టుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు జక్కుల సదానందం, ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శేషాద్రి రాజేందర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కమిషన్లు కమిటీల పేరుతో ఎస్సి వర్గీకరణను కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

### -మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తీగల ప్రేమ్ సాగర్ మాదిగ.



కొత్తగూడ, అక్టోబర్ 18 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం లో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తీగల ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మహబూబాబాద్ జిల్లాలో అన్ని మండలాలలో ఉన్నటువంటి మాదిగ మాదిగ ఉపకులాల సామాజిక వర్గాలకు భారతదేశ అత్యున్నతమైన ధర్మాసనం సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీల వర్గీకరణ పై ఇచ్చిన తీర్పు ప్రకారం న్యాయం జరిగింది అని యుద్ధం అయిపోయినది అని దశాబ్దాలుగా కోల్పోతున్న రిజర్వేషన్ ఫలాలు అందుకోబోతున్నామని మాదిగ మాదిగ ఉప కులాలు సంబరాలు చేసుకున్నారు. కానీ భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ పాలిస్తున్నటువంటి కొన్ని రాష్ట్రాలలో కమిషన్ల కమిటీలని కాలయాపన చేస్తూ రాష్ట్రాలలో ఎస్సీల వర్గీకరణ కాకముందే ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తూ ఉద్యోగాల నియామకంలో మాదిగ మాదిగ ఉపకులలా జనాభా దమాషా ప్రకారం రావలసిన వాటా రాకుండా మోసం చేస్తున్నారు మన తెలంగాణ రాష్ట్రంలో కూడా సుప్రీంకోర్టు తీర్పు విన్న వెంటనే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు శాసనసభలో మాదిగ మాదిగ ఉపకులాల రిజర్వేషన్ల వర్గీకరణ ఎన్నో ఏండ్ల కళ గనుక తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ కట్టుబడి ఉంది అని దేశంలో మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చేసి ఆ తరువాత ఉద్యోగ నియామకాలు చేపట్టి మాదిగ మాదిగఉపకులాల వారికి న్యాయం చేస్తామని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి చెప్పాలని అన్నారు. గనుక మందకృష్ణ మాదిగ ఆదేశాల మెరకు నవంబర్ 4 నుండి 14వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గ కేంద్రాలలో మరియు అన్ని మండల కేంద్రాల్లో మాదిగల ధర్మయుద్ధ దీక్షలు చేపట్టాలి. నవంబర్ 16 నుండి డిసెంబర్ 20 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దండోరా ధర్మ యుద్ధ రథయాత్ర ప్రారంభం అవుతుంది. నవంబర్ 16న దండోరా ధర్మ యుద్ధ రథయాత్ర కోదాడలో ప్రారంభమై డిసెంబర్ 21న చలో హైదరాబాద్ మాదిగల ధర్మ యుద్ధ మహా ప్రదర్శనకు చేరుకుంటుంది అందుకుగాను మహబూబాబాద్ జిల్లాలో అన్ని మండలాల మాదిగ మాదిగ ఉప కులాల ప్రజలు ఎంఎస్పి ు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించుకునేందుకు చలో హైదరాబాద్ మాదిగ మాదిగ ఉపకులాల ధర్మ యుద్ధ మహా ప్రదర్శనకు సిద్ధంకావాలనిపిలుపునిచ్చారు.

## బాల్యతండా వాసికి జేఆర్ఎఫ్ ఫెలోషిప్

### - పీహెచ్డీలో ఆల్ ఇండియా 165 ర్యాంక్
### - జర్పుల సురేష్ ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు కాలు నాయక్



మరిపెడ,అక్టోబరు 18,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బాల్య తండాకు చెందిన జర్పుల సరోజ మంగ్యా దంపతుల ద్వితీయ పుత్రుడు జర్పుల సురేష్ సీఎస్ఐఆర్ నెట్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ , అసిస్టెంట్ ప్రొఫెసర్ పీహెచ్డీలో ఏఐఆర్ 165వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా సురేష్ ను శుక్రవారం గ్లోబల్ సంస్థల అధినేత,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జరుపుల కాలు నాయక్ వారి స్వగృహం శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కాలు నాయక్ మాట్లాడుతూ యువత ఏటువంటి చెడు అలవాట్లు, మత్తు పానీయాలకు లోనూ కాకుండా సురేష్ లాంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నతమైన స్థానాన్ని అధిరోహించి మీ తల్లి తండ్రులకు,గ్రామ పంచాయితీ మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. సురేష్ లాంటి వ్యక్తులు పుట్టడం గ్రామ పంచాయితీ కి ఎంతో గర్వ కారణమన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ హరినాయక్,బానోత్ పాప, బానోత్ బాలా,బోడ వెంకన్న, బానోత్ హ్పెన్సేన్,జర్పుల శంకర్,జర్పుల సోమన్ని, జర్పుల మంగ్యా, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత చేపపిల్లల పంపిణీతో చేయూత



### - మత్స్యకారులు నీటి వనరులను సముచితంగా వినియోగించుకోవాలి
### - మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వ కృషి
### - ముదిరాజుల ఆర్థిక అభ్యున్నతే ధ్యేయం
### - మత్స్య పారిశ్రామిక జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ అధ్యక్షుడు రమేష్
### - ఘనంగా శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్ జన్మదిన వేడుకలు

మరిపెడ,అక్టోబరు 18,మేజర్ న్యూస్(సూర్య):మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, ముదిరాజులకు ఉచిత చేపపిల్లల పంపిణీతో వారికి చేయూతనందిస్తున్నామని మత్స్య పారిశ్రామిక జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ అధ్యక్షుడు కొత్తూరు రమేష్ అన్నారు. శుక్రవారం మరిపెడ మండలంలోని పలు గ్రామాలకు చెందిన మత్స్యకారులకు ప్రభుత్వం తరపున 70,500 చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మత్స్యకారుల సామాజిక-ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయడానికి మత్స్య శాఖ కృషి చేస్తోందన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీలో భాగంగా వివిధ గ్రామాలకు బొచ్చే,రవ్వ,బంగారు తీగ జాతికి చెందిన నాణ్యమైన చేప పిల్లలను అందించినట్లు తెలిపారు. మత్స్యకారులు అన్ని నీటి వనరులను సముచితంగా వినియోగించుకుని ముందుకుసాగాలన్నారు. అనంతరం శాసన మండలి డిప్యూటి చైర్మెన్ బండా ప్రకాష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మత్స్యకారుల సంఘం తరపున కేక్ కట్ చేసి బండా ప్రకాష్ కు శుభాకాంక్షలు తెలిపారు. ముదిరాజుల సంక్షేమం కోసం బండా ప్రకాష్ అహర్నిషలు పాటు పడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెండ్లి శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి పిట్టల ధనుంజయ్,మండల అధ్యక్షులు బయ్య ఉపేందర్, జిల్లా డీఎఫ్ వో బీ.వీరన్న నాయక్,ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్,కౌన్సిలర్ బయ్య బిక్షం,ముదిరాజ్ నాయకులు కొప్పెర శ్రీను,సుంకరి అశోక్, తమ్మనబోయిన రాజేష్, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయాలి

### ఆదివాసి టీచర్స్ అసోసియేషన్,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్.



కొత్తగూడ, అక్టోబర్ 18 (మేజర్ న్యూస్ (సూర్య)ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గిరిజన పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయాలి అని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు మండల కేంద్రంలో నీ స్పోర్ట్స్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ ఏటూర్ నాగారం ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లాలో కొనసాగుతున్న 19 గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, 104 గిరిజన ప్రాథమిక పాఠశాలలు,ఆరు ఎస్టి బాలుర హాస్టళ్లు, 9 పోస్టు మెట్రిక్ హాస్టల్లో విద్య విధానం కుంటుపడుతుందని , ఉపాధ్యాయుల బదిలీలు జరిగి రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఇంకా ఏకోపాధ్యాయ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను రిలీవ్ చేసినప్పటికీ వారి స్థానంలో ఇంకా సర్దుబాటు జరగకపోవడం బాధాకరమని, కొత్తగా బదిలీలు జరిగిన సందర్భంలో కాళీ అయిన ఎస్ సి ఆర్ పి ల స్థానంలో ఇంతవరకు నియమించకపోవడం శోచనీయం అని,జిల్లా మానిటరింగ్ అధికారి ఏసీఎంలో బదిలీ స్థానంలో ఇంతవరకు దిక్కులేని పరిస్థితి ఏర్పడింది, విద్యార్థులు అధికంగా ఉన్న పాఠశాలలకు ఇంతవరకు సర్దుబాటు చేయకపోవటం మూలంగా విద్యార్థుల సిలబస్ అయ్యే పరిస్థితి కనబడుటలేదని, ఉపాధ్యాయులకు సంబంధించి సర్వీస్ అంశాలను పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని, ఉపాధ్యాయుల సర్వీసు పుస్తకాలను నెలల తరబడి పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ విద్యార్థులకు సరైన మెటీరియల్ అందించకుండా గిరిజనవిద్యను నిర్లక్ష్యం చేస్తున్నారని ,ఇప్పటికైనా ఉపాధ్యాయ సంఘాల సమన్వయంతో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రేగ పాపయ్య, సుబ్బారావు, వాసం,వీరస్వామి ఇరుప దేవేందర్, మద్దెల సారయ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గండ్ర ను కలిసిన ఆర్టిజన్ జేఏసీ కన్వర్షన్ సాధన కమిటీ



మొగుళ్ల పల్లి అక్టోబర్ 18 మేజర్ న్యూస్ (సూర్య) భూపాల్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును విద్యుత్ ఆర్టిజన్ జేఏసీ కన్వర్షన్ సాధన కమిటీ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ జిల్లా చైర్మన్ తిప్పారపు రాజు, కన్వీనర్ మోత్కూరి కోటి మాట్లాడుతూ ఏండ్ల తరబడి వెట్టి చాకిరి చేపిస్తూ గత ప్రభుత్వం పర్మినెంట్ చేస్తానని 2017లో 23 66 7 మంది కాంటాక్ట్ కార్మికులను మోసం చేసిందని, ప్రజా పాలన సంక్షేమ ప్రభుత్వంలోనేనా తమకు న్యాయం చేయాలని విన్నవించుకున్నారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఎమ్మెల్యే సత్యనారాయణరావు కోరారు .ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ యాల్ల సురేందర్ రెడ్డి, ఎండి అంకుషావలి,కోకన్వీనర్ కోసరి భాస్కరు,సట్ల రాజేందర్, మద్దెల కృష్ణమూర్తి, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం





### -అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్

మహబూబాబాద్ రూరల్, ఆక్టోబర్18,మేజర్ న్యూస్ (సూర్య):ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, వానాకాలం 24-25, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సంబంధిత సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2024 -25, వరి ధాన్యంమద్ధతు ధర క్వింటాలుకి ఏ గ్రేడ్ రకం- రూ. 2320/- సాధారణ రకం రూ,2300/- అదనంగా రూపాయలు 500/- ప్రతి క్వింటా సన్న ధాన్యానికి చెల్లించబడుతుందని, సన్నరకం రూ కి. 2820/- ఇస్తారన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో ఐకెపి 64, పిఎసిఎస్ 153, జీసీసీ 11, మెప్మా 2, డి ఎఫ్ పి సి ఎల్ 3, ఏఎంసి 1, కలిపి మొత్తం (234) ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.
ప్రభుత్వ సూచనలకు మేరకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నేరుగా రైతు ఐరిస్ ద్వారా కొనుగోలు చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ సూచించిన సూచనల ప్రకారం సంబంధిత ఏజెన్సీలు సిబ్బంది రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని అందుకు శుక్రవారం మూడు దఫాలుగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, డి సి ఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిహెచ్ఓ మరియన్న,
తదితరులు పాల్గొన్నారు.


## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే





కాశిబుగ్గ 18 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనికి చెందిన కరిష్మా 24సం"ల బాలింత తీవ్ర అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా స్థానిక నాయకుల సమాచారం మేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుక వెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి వారి భర్త అస్లాం మరియు ముగ్గురు పిల్లలను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తన వంతు ఆర్థిక సహాయం చేసి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడుప మహేశ్ కుమారుడు అడుప రాహుల్ గత కొద్ది రోజుల క్రితం పెనాయిల్ త్రాగగా నేడు వారి నివాసానికి వెళ్లి అతని పరామర్శించి ఎమ్మెల్యే మనోధైర్యం కల్పించారు. అనంతరం గ్రామస్తులు కాలనీ లోని పలు సమస్యలు తెలియజేయగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు 14వ డివిజన్ కార్పొరేటర్ సులోచన సారయ్య మరియు 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, ఎన్టీఆర్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్, ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పిట్ట నగేష్, ఆర్మూర్ కుమార్, ఈర్ల రాజు,అంజయ్య, ఊబిది సారంగం, వీరస్వామి,ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కస్తూరి భరత్,బొల్లం నరేష్,జక్కుల ప్రశాంత్,పిట్ట సుధీర్,పూర్ణచందర్, కొమ్ము విజయ్, సాయి, నవీన్, బొల్లం భాగ్య,రజిత తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వండి



### - సీఎం కు వినతి పత్రం అందచేత

మరిపెడ,అక్టోబర్ 18,మేజర్ న్యూస్(సూర్య): డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలో ముద్ర కనిపించేలా సంక్షేమ ఫలాలు, నియోజకవర్గానికి సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు సాధ్యమైనంత మేర రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ నిధులు కేటాయించాలని వెనుకబడిన డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు తమరు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిఎం రేవంత్ రెడ్డిని కోరారు. నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మూలంగా తీవ్ర నష్టం జరిగిందని అనేక చెరువుల కట్టలు తెగిపోయాయని రోడ్డు,బ్రిడ్జి పెద్ద మొత్తంలో ధ్వజమయ్యాయి అని వీటన్నింటికీ మరమ్మతులు చేయడం కోసం తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇంటిగ్రేటెడ్ స్కూలు, ప్రాథమిక,ప్రాథమిక ఉన్నత పాఠశాల, ఆశ్రమ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పన కోసం నిధులు కేటాయించి సహకరించాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు

# మతోన్మాదాన్ని నిరసించండి



## ప్రజాస్వామ్యన్ని పరి రక్షించండి

## సీపీఎం జిల్లా కార్యదర్శి

## సాదుల శ్రీనివాస్

కేసముద్రం, అక్టోబర్ 18, మేజర్ న్యూస్ (సూర్య):భారత దేశ అభివృద్ధికి మతోన్మాదం గొడ్డలిపెట్టుగా మారిందని, తద్వారా మన దేశం ప్రపంచ దేశాల ముందర అవమానాలకు గురవుతుందని, మతోన్మాదాన్ని నిరసించండి, ప్రజాస్వామ్యన్ని పరి రక్షించందని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్ లో సిపిఎం 6వ మహాసభ చాగంటి కిషన్, గొడిశాల వెంకన్న, వేల్పుకొండ సావిత్రల అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సాదుల శ్రీనివాస్ మహాసభలో ప్రారంభోపన్యాసం చేస్తూ మూడోసారి గద్దెనెక్కిన మోడీ సర్కార్ ఆది నుండి నేటి వరకు ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలులో ఘోరంగా విఫలమైందని,దానిని కప్పిపుచ్చు కోవడానికి ప్రజలలో తిరిగి తమ యొక్క ప్రాభవాన్ని కాపాడు కోవడం కొరకు రామ మందిరాన్ని తెరపైకి తెచ్చి ప్రజల ఓట్లను దండుకుందని ఆరోపించారు.రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తెచ్చి, రైతాంగం చేసిన అలుపెరగని పోరాటంతో, రైతులకు క్షమాపణ చెప్పి తప్పించుకున్నారన్నారు. పేదల సంక్షేమం గురించి అర కొర నిధులిచ్చి కార్పోరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రుణం రాయితీలు ఇవ్వడంలో అంతర్యామేమిటో ప్రజలు గమనించాలన్నారు. అదే విధంగా తెలంగాణాలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలును వేగవంతం చేయాలన్నారు.నియంతకు వ్యతిరేకంగా నీతిమంతులు అనుకోని ఓట్లేస్తే అంతంత మాత్మమేపని చేస్తు కాలయాపన చేయడం తగదని అన్నారు. భవిష్యత్ లోసిపిఎం పార్టీ కేసముద్రం మండలంలోని అన్ని గ్రామాలల్లో నిర్మించాలని కార్యకర్తలకు పిలుచ్చారు.జిల్లా కార్యదర్శివర్గ సభులు గుని గంటి రాజన్న, సూరపు సోమయ్య, ఆకుల రాజు, అలువాల వీరయ్య మహాసభ పరిశీలకులుగా వ్యవహరింహారు.సభ ప్రారంభంకు ముందు సీనియర్ నాయకులు పుట్ట ముత్తయ్యచే అరుణపతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది.అనంతరం మండల సిపిఎం కమిటిని నూతనంగా ఎన్నుకోవడం జరిగింది.ఈకార్యక్రమంలో సిపీఎం నాయకులు మార్తినేని పాపారావు, బొబ్బాల యాకూబ్ రెడ్డి, మోడెం వేంకటేశ్వర్లు, కావటి నర్సయ్య, తాడబోయిన శ్రీశైలం, జల్లెజయరాజు, వేల్పుగొండ సామిత్ర, గొడిశాల వెంకన్న, ఆవుల వెంకన్న
ఇస్లావత్ సదాని, నీరుటి జలేందర్, పోతరబోయిన ఉప్పలయ్య, సుంకరి వెంకన్న, తాడబోయిన లింగమ్మ, మోడెం శాంతమ్మ, ముదరకోల శ్రీనివాస్, కదిరె రొజు, గుగులోతు కోత్య,జాగోత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక మహాసభ పోస్టర్ ఆవిష్కరణ





## జిల్లా అధ్యక్షులు చిలువేరు రాజేందర్

వరంగల్ ప్రతినిధి అక్టోబర్17 మేజర్ న్యూస్(సూర్య)భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఎనిమిదోవ మహాసభ పోస్టర్ ను జిల్లా అధ్యక్షులు చిలువేరు రాజేందర్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి జిల్లా ఇంచార్జి వేములకోండ సంపత్ తో కలిసి ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏలాంటి లాభాపేక్ష లేకుండా కార్మికుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న బిఎన్అర్ కెఎస్ సంఘం లో చేరాలని పిలుపునిచ్చారు.వరంగల్ లో జరిగే మహాసభ రోజున వరంగల్ చౌరస్తా మీదుగా పోచమ్మ మైదాన్ వరకు బైక్ ర్యాలీ ఉంటుందని పలువురు కార్మికులు సహకరించాలని కోరారు.వరంగల్ మహాసభ లో కార్మికుల ను ఉద్దేశించి పలు తీర్మానాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.కార్మికుల హక్కుల సాధన,పథకాల పెంపు,పెన్షన్ సౌకర్యం,సబ్సిడీ పథకాలు,ప్రైవేట్ ఇన్సూరెన్స్ లకు కార్మిక శాఖ ను కట్టపెట్టాలని చూసే విధానం విరమించుకొనుటకు ప్రభుత్వం పై ఒత్తిడి లాంటి పలు విషయాలపై పరిష్కారం దిశగా మహసభ తర్వాత పోరాటం చేసే విధివిధానాలు ప్రకటించడం జరుగుతుందని అన్నారు.కావున పెద్ద మొత్తంలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కృష్ణ,నర్సింహులు,సాధిక్,గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మాజి డిప్యూటీ మేయర్ ఎంబడి రవీందర్ మృతి



వరంగల్ ప్రతినిధి అక్టోబర్17 మేజర్ న్యూస్(సూర్య)గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంబాడి రవీందర్ అనారోగ్యంతో మరణించారు. ఎంబడి రవీందర్ తన స్వంత గ్రామం పెరుకవాడ,వరంగల్ నగరం లో రవీందర్ అభిమానులు,కాంగ్రేస్ నాయకులు,పలువురు దిగ్భ్రాంతి కి లొనయ్యారు.అలాగే కాంగ్రెస్ పార్టీ సంబంధించిన ఎమ్మెల్యేలు, మాజి ఎమ్మెల్యేలు, కార్పోరేటర్లు భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎంబడి రవీందర్ మరణం నగర ప్రజలకు తీరనిలోటని అన్నారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# వృద్ధ యాచకుడు మృతి



వరంగల్ క్రైం అక్టోబర్18 మేజర్ న్యూస్(సూర్య) హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియం ఎదురుగా ఉండే డివైడర్ మీద శుక్రవారం మధ్యాహ్నం అందజ 12 గంటల సమయం లో 60 నుంచి 70 సంవత్సరాలు వయస్సుగల వృద్ధ యాచకుడు చనిపోయాడని తెలియ వచ్చింది. మృతుని వద్ద ఎలాంటి ఆచూకీ, ఆధారాలు లభించలేదు.కావున తెలిసినవారు హనుమకొండ ఇనస్పెక్టర్ వై సతీష్ మరియు ఎస్ఐ పరశురాములు లను ఈ క్రింది నెంబర్లో సంప్రదించవలసిందిగా కోరనైనది. 8712685113, 8712685002. మృతదేహం ప్రస్తుతం MGM మార్చురీకి తరలించి హనుమకొండ పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు